



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 257 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 24 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :257 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 24 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## సమష్టిగా పనిచేస్తాం

### తెలుగు రాష్ట్రాల సివిల్ సప్లై మంత్రుల సమావేశంలో మంత్రి నాదెండ్ల




- హైదరాబాదులో ఏపీ, తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం
- హాజరైన నాదెండ్ల మనోహర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాష్ట్ర విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం ఇవాళ హైదరాబాద్ లో జరిగింది. ఎర్రమంజిల్‌లోని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఏర్పడిన పౌర

వివరాలు 2లో..

## ఈ దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోంది

- వైసీపీ నేత కుమారుడిపై పోలీసులు దుర్మార్గానికి పాల్పడ్డారన్న జగన్
- థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ ఆరోపణ
- చంద్రబాబు శిశుపాలుడి మాదిరి తప్పులు చేస్తున్నాడంటూ ట్వీట్



పెన్ పవర్ డెస్క్:పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఎల్లయ్య కుమారుడు హరికృష్ణపై దాచేపల్లి పోలీసులు చేసిన దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోందని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారిపై హింసకు పాల్పడడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారాన్ని వీరికి ఎవరు ఇచ్చారు? థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? దాన్ని సమర్థించుకునేందుకు ఒక కట్టుకథ అల్లుతారా? అని మండిపడ్డారు.

"స్వయంగా టీడీపీ నేత కార్లో హరికృష్ణను తరలించి, స్టేషన్లో తీవ్రంగా కొట్టి, సీఐ క్వార్టర్స్ లో దాచిపెడతారా? హరికృష్ణ తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన చేయకపోతే అతన్ని ఏం చేసేవారు? ఎవరి ఆదేశాలతో, ఎవరి అండతో ఈ దుర్మార్గాలన్నీ చేస్తున్నారు. ఇది రాజ్య హింస కాదా? ఇక పౌరులకు రక్షణ ఏముంటుంది? ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదంటారా? చట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేయడం కాదా?" అని నిలదీశారు. "చంద్రబాబు గారూ.. రెడ్‌బుక్ రాజ్యాంగంలో మీరు శిశుపాలుడి మాదిరి పాపాలు చేస్తున్నారు. ఇక ప్రజలు ఎంతమాత్రం సహించరు. ఈ అంశాన్ని అన్ని వ్యవస్థల దృష్టికీ తీసుకెళతాం. హరికృష్ణకు న్యాయం జరిగేంతవరకూ ఈ వ్యవహారాన్ని విడిచిపెట్టం" అని జగన్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వీడియోను కూడా జగన్ పంచుకున్నారు.

### సెన్సార్ బోర్డుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన రామ్ గోపాల్ వర్మ



- స్మార్ట్‌ఫోన్లలో పోర్న్, హింస చూస్తున్నారన్న వర్మ
- సినిమాల్లో వద్దనడం అర్థరహితమంటూ వ్యాఖ్య
- సెన్సార్ బోర్డు ఎప్పుడో ఎక్స్‌పైర్ అయిందన్న ఆర్జీవీ

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

### నాలోని ఒరిజినల్ అలాగే ఉంది...

## ఎవరూ డీలా పడొద్దు

- ధర్మవరం మినీ మహానాడులో శ్రీరామ్ కీలక వ్యాఖ్యలు
- కార్యకర్తలు బయపడొద్దని వ్యాఖ్య
- ఇంకా నాలుగేళ్ల సమయం ఉందన్న శ్రీరామ్



పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజక వర్గంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో ఆ పార్టీ నేత,

వివరాలు 2లో..

## సిగరెట్ల కంటే ఇవి లక్షల రెట్లు ప్రమాదకరం

- బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై చర్యలు ఏవన్న పాల్
- 11 వందల మంది సెలబ్రిటీలు యాప్ లను ప్రమోట్ చేశారని వ్యాఖ్య
- బెట్టింగ్ యాప్ లపై సుప్రీంకోర్టు సీరియస్ అయిందన్న పాల్

వివరాలు 2లో..



## ఏపీలో మెగా డీఎస్సీకి లైన్ క్లియర్.. సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు

- డీఎస్సీ వాయిదా కోరుతూ పిటిషన్లు దాఖలు
- పిటిషన్లు కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ఏవైనా సమస్యలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్లకు సూచన
- జూన్ 6 నుంచి జూలై 6 వరకు డీఎస్సీ పరీక్షలు యథాతథం




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ) షెడ్యూల్ విషయంలో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జరుగుతా యని సర్వోన్నత

వివరాలు 2లో..

## సుప్రీంకోర్టులో ఈ పద్ధతి మారాలి

### జస్టిస్ అభయ్ ఓకా సంచలన వ్యాఖ్యలు



- పదవీ విరమణ సందర్భంగా సుప్రీంకోర్టు జస్టిస్ ఏఎస్ ఓకా కీలక వ్యాఖ్యలు
- సుప్రీంకోర్టు సీజేఐ కేంద్రంగా నడుస్తోందని, ఇందులో మార్పు రావాలని సూచన
- హైకోర్టులు మరింత ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తాయని అభిప్రాయం

పెన్ పవర్ డెస్క్:సుప్రీంకోర్టు పనితీరులో మార్పులు రావాల్సిన అవసరం ఉందని జస్టిస్ అభయ్ ఓకా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు అంతా ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కేంద్రబిం దువుగా నడుస్తోందని వ్యాఖ్యానించారు. శుక్రవారం తన పదవీ విరమణ సందర్భంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జస్టిస్ అభయ్ ఓకా ప్రసంగిస్తూ, న్యాయవ్యవస్థలో పలు సంస్కరణల ఆవశ్యకతను నొక్కిచెప్పారు. సుప్రీంకోర్టుతో పోలిస్తే హైకోర్టులు మరింత ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తాయని జస్టిస్ ఓకా అభిప్రా యపడ్డారు. "హైకోర్టులు కమిటీల ద్వారా పనిచేస్తాయి, కానీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కేంద్రంగా నడుస్తోంది. ఇది మారాలి. నూతన సీజేఐ (జస్టిస్ బీఆర్ గవాయ్) ఆధ్వర్యంలో ఈ మార్పును మీరు చూస్తారు" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## జగన్ ప్రశ్నలకు బదులివ్వండి: కూటమి ప్రభుత్వంపై శైలజానాథ్ ధ్వజం

- లిక్కర్ స్కామ్‌పై కూటమిది కట్టుకథ అన్న శైలజానాథ్
- కూటమి నేతల మాటల్లో పొంతన లేదని ఎద్దేవా




పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. తాడే పల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న మద్యం కుంభకోణాన్ని వైఎస్ జగన్ ఆధారాలతో సహా బయటపెట్టారని, దానికి స్పందించకుండా ఈనాడు పత్రిక ద్వారా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మద్యం కుంభకోణంలో కోట్ల పేజీల సమాచారం డిలీట్ అయిందంటూ

వివరాలు 2లో..

## ఐఫోన్లు అమెరికాలోనే తయారుకావాలి, లేదంటే 25% సుంకం

## ఆపిల్‌కు ట్రంప్ వార్నింగ్



- అమెరికాలో అమ్మే ఐఫోన్లు అక్కడే తయారవ్వాలని ట్రంప్ స్పష్టం
- భారత్ లేదా ఇతర దేశాల్లో తయారు చేస్తే 25% సుంకం తప్పదని వార్నింగ్
- టిమ్ కుక్‌కు ఈ విషయం ముందే చెప్పానన్న ట్రంప్
- భారత్‌లో ఆపిల్ ఉత్పత్తి పెంపుపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి
- ట్రంప్ వ్యాఖ్యలతో ఆపిల్ షేర్లు 3% పైగా పతనం

పెన్ పవర్ డెస్క్:అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లను భారత్‌లో గానీ, మరే ఇతర దేశంలో గానీ కాకుండా అమెరికాలోనే తయారు చేయాలని, లేదంటే కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్

వివరాలు 2లో..

## పెరుగుతున్న కరోనా కేసులు... తొమ్మిది నెలల శిశువుకు పాజిటివ్

దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

బెంగళూరులో 9 నెలల బాలుడికి కొవిడ్ నిర్ధారణ

కేరళలో మే నెలలో 182 కేసులు నమోదు




పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి నెమ్మదిగా పంజా విసురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కర్ణాటక, కేరళ వంటి పొరుగు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగుచూడటంతో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తమైంది.

కర్ణాటక రాజధాని బెంగళూరులో తొమ్మిది నెలల పసికందుకు కరోనా సోకినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. హొస్కోటే ప్రాంతానికి చెందిన ఈ చిన్నారిని అనారోగ్యంతో మొదట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కలాసిపాల్యలోని వాణి విలాస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో మే 22న చిన్నారికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని కర్ణాటక కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్ష్ గుప్తా తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. పొరుగు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### బీఆర్ఎస్ లో ఆధిపత్య పోరుకు ఇది నిదర్శనమా? కవిత ప్రశ్నల్లో తప్పేముంది?

బీఆర్ఎస్ లో ఆధిపత్య పోరు స్పష్టంగా కనపడుతుంది. కేసీఆర్ కాకుండా ఇప్పుడు బీఆర్ఎస్ లో మూడు వర్గాలు అయిపోయినట్లు స్పష్టంగా కనపడుతుంది. ప్రాంతీయ పార్టీలు అధికారం కోల్పోయినప్పుడు ఇది సర్వసాధారణమే. అయినప్పటికీ క్యాడర్ లో నిరాశ నిస్పృహను కలిగిస్తాయని వేరే చెప్పాల్సిన పనిలేదు. వారసత్వం కోసం సహజంగానే పోటీ పెరుగుతుంది. కుమారుడిగా కేటీఆర్ కు కేసీఆర్ తర్వాత పార్టీ పగ్గాలను స్వీకరించేందుకు అన్ని అర్హతలున్నాయి. అలాగే కుమార్తెగా కల్వకుంట్ల కవితకు కూడా ఈ విషయంలో ఎలాంటి అడ్డంకులు లేవు. ఇక మేనల్లుడు హరీశ్ రావుకు మాస్ ఫాలోయింగ్ ఉండటంతో ఆయన కూడా పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే ముగ్గురు నేతలు వారసత్వం కోసం ఆశలు పెంచుకోవడంలో తప్పులేదు.

**హరీశ్ రావును బుజ్జగించినా...**

నిన్నటి వరకూ హరీశ్ రావు వేరుకుంపటి పెట్టుకుంటారన్న వార్తలు కొంత సంచలనం కలిగించాయి. అయితే హరీశ్ రావుతో కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లి మరీ కలసి వచ్చారు. ఇక హరీశ్ రావు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్లి రెండు రోజులుగా కేసీఆర్ తో సమావేశమవుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఇచ్చిన నోటీసులపై చర్చిందేకేనని బయటకు చెబుతున్నప్పటికీ హరీశ్ రావును కేసీఆర్ బుజ్జగించడానికే పిలిచారన్న టాక్ వినపడుతుంది. కేసీఆర్ తో సమావేశం తర్వాతనే హరీశ్ రావు కేటీఆర్ కు పార్టీ పగ్గాలతో పాటు అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి ఇచ్చినా తనకు అభ్యంతరం లేదని హరీశ్ రావు చెప్పారు. హరీశ్ రావు తాను సాధారణ కార్యకర్తగా పార్టీలో పనిచేస్తానని చెప్పారు.

**కేటీఆర్ కు అర్హత ఉన్నా...**

కేటీఆర్ ఉన్నత చదువులు చదువుకుని ఉద్యమంలో పాల్గొంటూ రాజకీయాల్లోకి వచ్చారు. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. అందుకే ఆయనకు ముందుగానే కేసీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని అప్పగించారు. కొన్నేళ్ల నుంచి పార్టీని కేటీఆర్ నడిపిస్తున్నాడు. ఏడాది నుంచి కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయితే కేటీఆర్ అంతా తానే అయి చూసుకుంటున్నారు. క్యాడర్ కూడా తమ భవిష్యత్ నేత కేటీఆర్ అని మానసికంగా ఫిక్స్ అయ్యారు. నేతలు కూడా కేటీఆర్ చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నారంటే ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి అదే రకమైన సిగ్నల్స్ వచ్చాయని అనుకోవాలి. అందుకే కేటీఆర్ కు పార్టీ పగ్గాలను పూర్తిగా అప్పగిస్తానని కేసీఆర్ చెప్పినా ఎవరూ అభ్యంతరం చెప్పరు కూడా.

**కవిత విషయంలోనే...**

కానీ కల్వకుంట్ల కవిత విషయంలోనే కొంత తేడా కనపడుతుంది. ఆమెపై ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు ఉంది. ఆరు నెలల పాటు జైల్లో ఉండి వచ్చారు. అందులో నిజానిజాలు ఎలా ఉన్నప్పటికీ కవిత అందులో దోషిగానే జనం చూస్తున్నారు. ఈ సమయంలో కవితకు ప్రాధాన్యం ఇస్తే బాగుండదని కేసీఆర్ భావించి ఉండవచ్చు. అదే సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో కయ్యానికి దిగే కంటే కాంగ్రెస్ ను ముందు రాష్ట్రంలో అణిచివేయాలన్న ప్లాన్ తోనే కేసీఆర్ బీజేపీపై ఫైర్ కాకపోయి ఉండవచ్చన్న భావన కలుగుతుంది. కవిత తనను జైల్లో పెట్టిన పార్టీని ఒక్క మాట మాట్లాడకుండా ప్రసంగాన్ని ముగించడంపైనే అభ్యంతరం తెలిపారు. తాను కూడా ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించానని, జాగృతి పేరుతో మహిళలను ఏకం చేశానని, అలాంటి తనను పక్కన పెట్టడంపై ఆమె కొంత ఇబ్బంది పడుతున్నారు. అయితే ఫ్యామిలీ పాలిటిక్స్ కావడంతో ఇది టీ కప్పులో తుపానులా తొలిగిపోతుందని నేతలు చెబుతున్నారు.

# నాలోని ఒరిజినల్ అలాగే ఉంది... ఎవరూ డీలా పడొద్దు

- మొదటి పేజి తరువాయి

నియోజ కవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పరోక్షంగా పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అర చేయి ఆయుధం అవుతుంది" అని ఆయన అన్నారు. "సమయం మించి పోలేదు, ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది" అని పేర్కొంటూ, భవిష్యత్తుపై ధీమా వ్యక్తం చేశారు. "ధర్మవరం నాకు చాలా ఓపిక నేర్పింది. కానీ, నాలో ఉన్న ఒరిజనల్ అలానే ఉంది" అంటూ తన సహజశైలి మారలేదని స్పష్టం చేశారు.

కార్యకర్తలు నిరాశ చెందవద్దని సూచిస్తూ, "పొద్దు మునగాలంటేనే సమయం పడుతుంది. ఎందుకు మీరు డీలా పడిపోతున్నారు?" అని ప్రశ్నించారు. "మీరు తప్పు చేసినా, ఒప్పు చేసినా మీ వెంటే ఉంటాను. నా వెంట నడిచి వచ్చిన వారిని ఎవర్నీ మర్చిపోలేదు" అంటూ వారికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ఎవరికీ భయపడకుండా ధైర్యంగా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పరిటాల శ్రీరామ్ ధర్మవరం నుంచి పోటీ చేయాలని భావించారు. ఆ దిశగా నియోజకవర్గంలో విస్తృతంగా పనిచేశారు కూడా. అయితే, ఎన్నికల పొత్తుల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ స్థానాన్ని బీజేపీకి

కేటాయించారు. దీంతో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సత్యకుమార్ యాదవ్ విజయం సాధించి, ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, ధర్మవరం మినీ మహానాడులో పరిటాల శ్రీరామ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఆయన మాటల్లోని అంతరార్థాలపై స్థానిక రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

# సెన్సార్ బోర్డుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన రామ్ గోపాల్ వర్మ

- మొదటి పేజి తరువాయి

సినిమా ల్లో అసభ్య పదజాలం, సెన్సార్ బోర్డు తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్జీవీ, పలు అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారు. "సినిమాల్లో బూతులు ఉండకూడదని చాలా మంది వాదిస్తుంటారు. సెన్సార్ బోర్డు కూడా అనేక నిబంధనలు విధిస్తోంది. సినిమాల్లోనే ఇదంతా ఉన్నట్లు మాట్లాడుతున్నారు" అని ఆర్జీవీ అన్నారు. "ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. వాటిలో పోర్న్ వీడియోలు, అత్యంత హింసాత్మక దృశ్యాలు సులువుగా చూస్తున్నారు. అలాంటప్పుడు, వినోదం కోసం తీసే సినిమాల్లో ఇది ఉండొద్దు, అది చూపించొద్దు అనడం ఎలా సమంజసం? ఫోన్లో చూస్తే తప్పు లేనప్పుడు, పెద్ద తెరపై బూతులు చూస్తే తప్పేంటి? ఇలాంటి ఆంక్షలు పెట్టడం నిజంగా అర్థం లేని పని" అని ఆయన అభిప్రాయపడ్డారు.

సెన్సార్ బోర్డు పనితీరుపై మండిపడుతూ, "సెన్సార్ బోర్డ్ అనేది ఎప్పుడో కాలం చెల్లిపోయింది (ఎక్స్‌పైర్ అయిపోయింది). అదొక స్టుపిడ్ థింగ్" అంటూ ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముక్కుసూటిగా మాట్లాడటం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఆర్జీవీకి కొత్తేమీ కాదు. అయితే, ఈసారి ఏకంగా సెన్సార్ బోర్డునే ఆయన తప్పుబట్టడం గమనార్హం. ఈ వ్యాఖ్యలపై సెన్సార్ బోర్డు ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ఐఫోన్లు అమెరికాలోనే తయారుకావాలి, లేదంటే 25% సుంకం

- మొదటి పేజి తరువాయి

ట్రంప్ ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌ను గట్టిగా హెచ్చరించారు. ఈ పరిణామం భారత్‌లో ఐఫోన్ల ఉత్పత్తిని పెంచాలనుకుంటున్న ఆపిల్ ప్రణాళికలకు ఆటంకం కలిగించేలా ఉంది. "అమెరికాలో అమ్ముడయ్యే ఆపిల్ ఐఫోన్లు భారత్‌లోనో, మరే ఇతర దేశంలోనో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని నేను చాలా కాలం క్రితమే టిమ్ కుక్‌కు తెలియజేశాను" అని ట్రంప్ శుక్రవారం తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒకవేళ అలా జరగని పక్షంలో, ఆపిల్ సంస్థ అమెరికాకు కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ వార్తల నేపథ్యంలో ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో ఐఫోన్ తయారీ సంస్థ ఆపిల్ షేర్లు 3 శాతానికి పైగా పడిపోయాయి. చైనాపై ట్రంప్ విధించిన సుంకాల నేపథ్యంలో, ఆపిల్ సంస్థ తమ సరఫరా వ్యవస్థలను సర్దుబాటు చేసుకుంటూ ఐఫోన్ తయారీని భారత్‌కు మార్చాలని చూస్తోంది. ఈ ప్రణాళికే అమెరికా అధ్యక్షుడికి తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. గతవారం తన మధ్యప్రాచ్య పర్యటన సందర్భంగా కూడా ట్రంప్ ఈ విషయాన్ని ప్రస్తావించారు. "నిన్న నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య వచ్చింది. ఆయన భారత్‌లో భారీగా ఉత్పత్తి చేస్తున్నారు. మీరు భారత్‌లో ఉత్పత్తి చేయడం నాకు ఇష్టం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తమ చర్చల ఫలితంగా, ఆపిల్ అమెరికాలో ఉత్పత్తిని పెంచుతుందని ట్రంప్ తెలిపారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలు, సుంకాలు మరియు భౌగోళిక రాజకీయ ఆందోళనల నేపథ్యంలో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు వచ్చే ఏడాది చివరి నాటికి అమెరికాకు అవసరమైన ఐఫోన్లలో అధిక భాగాన్ని భారత్ నుంచి సేకరించాలన్న ఆపిల్ ప్రణాళికకు అడ్డంకిగా మారాయి. ఆపిల్ ప్రస్తుతం చాలా వరకు ఐఫోన్‌లను చైనాలోనే తయారు చేస్తోంది. అమెరికాలో స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తిని చేపట్టడం లేదు. కఠినమైన కోవిడ్ లాక్‌డౌన్‌ల కారణంగా తమ అతిపెద్ద ప్లాంట్‌లో ఉత్పత్తిని దెబ్బతిన్నప్పటి నుంచి ఆపిల్, దాని సరఫరాదారులు ప్రపంచంలోని రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా నుంచి తమ కార్యకలాపాలను వేగంగా తరలిస్తున్నారు. భారత్‌లో తయారవుతున్న ఐఫోన్లలో ఎక్కువ భాగం దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ

గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ అవుతున్నాయి. విస్ట్రాన్ కార్పొరేషన్ స్థానిక వ్యాపారాన్ని కొనుగోలు చేసి, పెగాట్రాన్ కార్పొరేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న టాటా గ్రూప్ ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగం కూడా కీలక సరఫరాదారుగా ఉంది. టాటా, ఫాక్స్‌కాన్ సంస్థలు దక్షిణ భారతదేశంలో కొత్త ప్లాంట్లను నిర్మిస్తూ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ గతంలో నివేదించింది.

మార్చి వరకు గత 12 నెలల్లో ఆపిల్ భారత్‌లో 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఉత్పత్తిని దాదాపు 60 శాతం పెంచింది. ట్రంప్ తాజా హెచ్చరికలతో ఆపిల్ భవిష్యత్ వ్యూహాలు ఎలా మారతాయో చూడాలి.

# జగన్ ప్రశ్నలకు బదులివ్వండి: కూటమి ప్రభుత్వంపై శైలజానాథ్ ధ్వజం

- మొదటి పేజి తరువాయి

ఈనాడులో కథనం రాయించడం విడ్డూరంగా ఉందని శైలజానాథ్ అన్నారు. ఒకవైపు డేటా మొత్తం ధ్వంసమైందని చెబుతూనే, మరోవైపు బ్యాక్ ఎండ్ నుంచి సమాచారం సేకరించామని చెప్పడం, చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో అక్రమాలు జరిగాయని చెబుతున్నారని, అసలు డిస్టిలరీలకు అనుమతులు, వాటి సామర్థ్యం పెంపు ఎవరి కాలంలో జరిగాయో చెప్పాలని శైలజానాథ్ ప్రశ్నించారు. కేబినెట్ ఆమోదం లేకుండా రూ.1300 కోట్ల ప్రివిలేజ్ ఫీజు మాఫీ చేయడం, ముఖ్యమంత్రికి కావాల్సిన డిస్టిలరీలకు ఎక్కువ ఆర్డర్లు ఇవ్వడం వంటివి ఎవరు చేశారని నిలదీశారు. టీడీపీ హయాంలోని మద్యం వ్యవహారాలకు సంబంధించిన నోట్ ఫైళ్లపై చంద్రబాబు, నాటి మంత్రి కొల్లు రవీంద్ర సంతకాలున్నాయని, ఇప్పుడు చెబుతున్న కుంభకోణంలో తమ సంతకాలు ఎక్కడున్నాయో చూపాలని సవాల్ విసిరారు.

జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, ఈనాడును అడ్డం పెట్టుకుని ప్రభుత్వం బురద చల్లే ప్రయత్నం చేస్తోందని శైలజానాథ్ మండిపడ్డారు. కోట్ల పేజీల సమాచారం తొలగించారంటూ ఈనాడు ఆశ్చర్యకరమైన కథనాన్ని ప్రచురించిందని, అదే సమయంలో బ్యాక్ ఎండ్ ద్వారా సమాచారం సేకరించి వేల కోట్ల అక్రమాలు జరిగాయని నిర్ధారించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఒకవేళ సమాచారం నిజంగానే డిలీట్ అయితే బాధ్యులైన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ విభాగాల్లో సమాచారం ఒకచోట కాకపోతే మరోచోట ఉంటుందని, దాన్ని పూర్తిగా నాశనం చేయడం సాధ్యం కాదని, ఈ మాత్రం ఈనాడుకు తెలియదా? అని ఎద్దేవా చేశారు.

మద్యం కుంభకోణంపై కూటమి నేతలు ఒక్కొక్కరు ఒక్కో రకమైన లెక్కలు చెబుతున్నారని, వారి మాటల్లోనే పొంతన లేదని శైలజానాథ్ విమర్శించారు. చంద్రబాబు రూ.10 వేల కోట్లని, పురందేశ్వరి రూ.25 వేల కోట్లని, అచ్చెన్నాయుడు లక్ష కోట్లని, పవన్ కల్యాణ్ రూ.41 వేల కోట్లని, అసెంబ్లీలో చంద్రబాబు రూ.18 వేల కోట్లని, అదే రోజు పవన్ కళ్యాణ్ రూ.30 వేల కోట్లని, ఎంపీ సీఎం రమేష్ రూ.30 వేల కోట్లని, ఎంపీ కృష్ణదేవరాయులు రూ.18 వేల కోట్లని ఇలా తలో మాట మాట్లాడారని, దీన్నిబట్టి అసలు కుంభకోణమే జరగలేదని స్పష్టమవుతోందని ఆయన అన్నారు.

# ఏపీలో మెగా డీఎస్సీకి లైన్ క్లియర్.. సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. వివరాల్లోకి వెళితే, ఏపీలో డీఎస్సీ, టెట్ పరీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేయాలని అభ్యర్థిస్తూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో తగిన కారణాలు కనిపించడం లేదని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఒకవేళ అభ్యర్థులకు ఏవైనా సమస్యలు ఉంటే, వాటి పరిష్కారం కోసం హైకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిన

డీఎస్సీ, టెట్ షెడ్యూల్ యథావిధిగా అమలవుతుందని స్పష్టం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. ఈ నోటిఫికేషన్ ప్రకారం, జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) పద్ధతిలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఈ పరీక్షల నిర్వహణకు మార్గం సుగమమైంది.

# పెరుగుతున్న కరోనా కేసులు... తొమ్మిది నెలల శిశువుకు పాజిటివ్

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రమైన కేరళలోనూ కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మే నెలలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 182 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ హెచ్చరించారు. జిల్లాల వారీగా చూస్తే, కొట్టాయం జిల్లాలో అత్యధికంగా 57 కేసులు నమోదు కాగా, ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు బయటపడ్డాయి.

## సమష్టిగా పనిచేస్తాం

## తెలుగు రాష్ట్రాల సివిల్ సప్లై మంత్రుల సమావేశంలో మంత్రి నాదెండ్ల

- మొదటి పేజి తరువాయి

సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చలు జరిగాయి. విభజన ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ భవనం కు కేటాయించబడింది. ప్రస్తుతం ఈ భవనంలోని 2వ, 3వ, 4వ, 5వ అంతస్తులను తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ అద్దెకు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించగా, ఈ అద్దె ఒప్పందంపై ఇరుపార్టీల మధ్య MOUపై సంతకాలు జరిగాయి.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతాంగాన్ని కాపాడుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో దీపం-2 పథకం కింద ఒక కోటి పది లక్షల లబ్ధిదారులకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర సివిల్ సప్లై అనుసంధానంతో ఈ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని వెల్లడించారు. ఎగుమతుల ప్రోత్సాహంతో రైతులకు నష్టం లేకుండా చూస్తామని పేర్కొన్నారు. సమావేశంలో చర్చించిన విషయాలు ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడతాయని భావిస్తున్నాం... ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లి మార్పు తీసుకొస్తాం అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారంతో పౌర సరఫరాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## సిగరెట్ల కంటే ఇవి లక్షల రెట్లు ప్రమాదకరం

**పెన్ పవర్ డెస్క్:**బెట్టింగ్ యాప్‌ల నియంత్రణ విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిందని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలిపారు. ఈ యాప్‌ల వల్ల జరుగుతున్న నష్టంపై కేంద్ర ప్రభుత్వంతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన పాల్, బెట్టింగ్ యాప్‌ల ప్రమాదకర స్వభావంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఖబెట్టింగ్ యాప్‌ల వ్యసనం సమాజంలో పెను విషాదాన్ని నింపుతోందని కేఏ పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యాప్‌ల కారణంగా వేలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన గుర్తుచేశారు. లక్షలు, కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకుపోయి, వాటిని తీర్చలేక ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి దారుణమైన ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాయో వివరించాలని సుప్రీంకోర్టు తన నోటీసుల్లో ప్రశ్నించిందని పాల్ పేర్కొన్నారు. "సిగరెట్ ప్యాకెట్లపై 'పొగతాగడం ఆరోగ్యానికి హానికరం' అని రాసి ఉంటుంది. కానీ, ఈ బెట్టింగ్ యాప్‌లు సిగరెట్ కంటే లక్షల రెట్లు ప్రమాదకరమైనవి" అని కేఏ పాల్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. సుమారు 1,100 మందికి పైగా సెలబ్రిటీలు కోట్ల రూపాయలు పారితోషికంగా తీసుకుని ఈ బెట్టింగ్ యాప్‌లను విచ్చలవిడిగా ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి యాప్‌ల వల్ల మరిన్ని ఆత్మహత్యలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పాల్ నొక్కిచెప్పారు. మనీలాండరింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలంటే, కేంద్ర ప్రభుత్వం తక్షణమే బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిషేధిస్తూ ఒక పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు వ్యక్తులపై తెలంగాణలో కేసులు నమోదు చేసినప్పటికీ, వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని పాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## సుప్రీంకోర్టులో ఈ పద్ధతి మారాలి

- మొదటి పేజి తరువాయి

పారదర్శకత విషయంలో మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా (మే 13న పదవీ విరమణ చేశారు) తీసుకున్న చర్యలను జస్టిస్ ఓకా ప్రశంసించారు. "జస్టిస్ ఖన్నా పారదర్శకత మార్గంలో మనల్ని ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషంగా ఉంది. సుప్రీంకోర్టులోని ప్రతి న్యాయమూర్తిని విశ్వాసంలోకి తీసుకుని ఆయన నిర్ణయాలు తీసుకున్నారు. ఇక జస్టిస్ గవాయ్ రక్తంలోనే ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయి" అని ఆయన అన్నారు.

న్యాయవ్యవస్థలో అగ్రస్థానంలో ఉన్న సుప్రీంకోర్టు, హైకోర్టులు విచారణ కోర్టులను (ట్రయల్ కోర్టులు) నిర్లక్ష్యం చేస్తున్నాయని జస్టిస్ ఓకా ఆవేదన వ్యక్తం చేశారు. "మన విచారణ, జిల్లా కోర్టులలో చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. విచారణ కోర్టును ఎప్పుడూ సబార్డినేట్ కోర్టు అని పిలవకండి. ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధం. 25 ఏళ్లుగా అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. అలహాబాద్ వంటి కోర్టులు సగం సంఖ్యతో పనిచేస్తున్నాయి. 20 ఏళ్ల తర్వాత ఒకరికి శిక్ష విధించడం చాలా కష్టమైన పని" అని ఆయన పేర్కొన్నారు.

**న్యాయమూర్తి పదవే జీవితం**

తన న్యాయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, పదవీ విరమణ గురించి చాలా మంది తనను అడిగారని జస్టిస్ ఓకా తెలిపారు. "న్యాయమూర్తులకు న్యాయం చేసే స్వేచ్ఛ ఉంటుంది. మీరు న్యాయమూర్తిగా లేనప్పుడు ఆ స్వేచ్ఛ ఉండదు. 21 ఏళ్ల తొమ్మిది నెలల పాటు మూడు రాజ్యాంగ కోర్టులలో న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత, న్యాయమూర్తి పదవే జీవితం అవుతుంది, జీవితమే న్యాయమూర్తి పదవి అవుతుంది" అని ఆయన భావోద్వేగంగా అన్నారు. ఆర్థికంగా మరింత లాభదాయకమైన వృత్తిని వదిలి న్యాయమూర్తి అయినందుకు తనకు ఎలాంటి విచారం లేదని ఆయన స్పష్టం చేశారు. "విజయవంతమైన న్యాయవాది న్యాయమూర్తి అయినప్పుడు, వారు త్యాగం చేశారని అంటారు. నేను దీనిని అంగీకరించను. మీరు న్యాయవ్యవస్థలో చేరినప్పుడు, ఆ ఆదాయం రాకపోవచ్చు, కానీ మీకు లభించే పని సంతృప్తి ఒక న్యాయవాది ఆదాయంతో పోల్చలేనిది" అని ఆయన వివరించారు. "ఒకసారి మీరు న్యాయమూర్తి అయితే, రాజ్యాంగం, మనస్సాక్షి మాత్రమే మిమ్మల్ని నడిపిస్తాయి. న్యాయమూర్తిగా నా సుదీర్ఘ ప్రస్థానంలో, నేను ఎప్పుడూ భిన్నాభిప్రాయ తీర్పు ఇవ్వలేదు" అని జస్టిస్ ఓకా తెలిపారు.



## పోలీసులు అదుపులో బ్యాటరీలు, మోటార్ల దొంగలు

**గోకవరం, పెన్ పవర్,మే 23 :**
మండలంలో రోడ్డు ప్రక్కన నిలిపి ఉంచిన వాహనాల బ్యాటరీలు , పొలాల్లోని మోటార్లు,ఇంజన్లను చోరీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి నాలుగు బ్యాటరీలు,ఒక మోటారు ఇంజన్ ను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీఎన్వీ పవన్ కుమార్ తెలిపారు.పూర్తి దర్యాప్తు నిర్వహించిన అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించనున్నట్లు ఎస్సై చెప్పారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## "గీత" చెరిగిపోయింది నమ్మకమే నాశనమైంది

- ప్రేమ పేరుతో వంచన
- 2022లో అదృశ్యమైన మహిళ హత్యకు గురైనట్లు తేల్చిన విశాఖ పోలీసులు

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, ఎర్రవరం/విశాఖపట్నం మే 23:**
నమ్మకమనే మాటలో ఎంత బలముందో, అంతకన్నా లోతైన గాయాలూ ఉండొచ్చు. అలాంటి గాయం గీత అనే మధ్య వయస్సు మహిళ జీవితాన్ని అర్ధాంతరంగా చెరిపేసింది. 2022లో అదృశ్యమైన గీత (వయస్సు 45), మూడు సంవత్సరాల అనంతరం ఒక హత్య కేసులో బాధితురాలిగా గుర్తించారు.ఆమె జీవితం ఒక మిశ్రమ గమనమే. రియల్ ఎస్టేట్ లో భాగస్వామిగా ముద్దుగా వ్యవహరించిన ముగ్గురిలో ఒకడైన దివాకర్‌తో గీతకు సాన్నిహిత్యం పెరిగింది. ఆ పరిచయం త్వరలోనే ప్రేమగా మారింది. కానీ, ఆమె ప్రేమను శ్రమగా, జీవిత భాగస్వామిగా చూస్తే.. అతడు మాత్రం తనని అనుభవించి తప్పించుకోవాలని చూశాడు.పెళ్లి చేసుకోవాలని గీత ఒత్తిడి చేయగా, దివాకర్ గొడవకు దిగాడని, పోలీసుల దర్యాప్తు ప్రకారం, ఇది చివరికి హత్యకు దారి తీసింది. గీతను నిర్దాక్షిణ్యంగా చంపి, తూర్పుగోదావరి జిల్లా ఎర్రవరం సమీపంలోని కాలువలో ఆమె శవాన్ని పడేశాడు. ఈ పాశవిక చర్యలో దివాకర్‌కు వరప్రసాద్ అనే వ్యక్తి సహకరించాడు. కానీ అతడు ఇప్పుడు లేడు కరోనా మహమ్మారి అతడిని బలితీసుకుంది. వీటన్నిటి వెనుక గీత మౌనం నిలిచిపోయింది. ఆమె మనసుతో






ప్రేమించిన వ్యక్తి చేతుల్లోనే తుదిశ్వాస విడిచే దుస్థితి ఎదురైంది. మూడు సంవత్సరాలుగా ఆమె కోసం ఎదురుచూస్తున్న కుటుంబానికి ఇప్పుడు కనీసం శవమైనా దొరికింది కానీ, న్యాయం కోసం పోరాటం ఇప్పుడే మొదలవుతుంది. ఈ కేసును సుదీర్ఘ కాలం పాటు అన్ని కోణాల్లో అన్వేషించి చివరికి చిక్కుముడిని ఛేదించిన మహారాణిపేట పోలీసులు బాధితురాలికి కనీస న్యాయాన్ని చేకూర్చగలిగారు కానీ మన సమాజం ఒక్కసారి ఆలోచించాలి ఒక్క మహిళ తను నమ్మిన ప్రేమే ఆమె ఆయువు తీసి చివరికి శవంగా మారినప్పుడు, మనం నిజంగా ఎక్కడ నిలబడ్డామో ?



## ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత

### ఆకట్టుకున్న బుర్రకథ



**ఆలమూరు, పెన్ పవర్,మే23 :**
మండలంలోని చింతలూరులో ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం రాత్రి పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి.సాయి కిషోర్ ఈ కళాజాతను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు బుర్రకథ రూపంలో హెచ్ఐవి సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు.ఎయిడ్స్ వ్యాధి ఒక సామాజిక రుగ్మతగా భావించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత ప్రదర్శించకుండా మానవత్వంతో ఆదరించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు ఆందోళన చెందనవసరం లేదని రోగ నిరోధక శక్తిని పరిపుష్టం చేసి జీవన ప్రమాణాన్ని పెంచే ఏఆర్ టీ మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే అంటువ్యాధులైన ఎయిడ్స్,క్షయ వ్యాధితో పాటు సుఖ వ్యాధులు సోకిన రోగులు తీసుకోవలసిన చికిత్స గురించి సవివరంగా తెలియజేశారు.ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకే.. గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకే ఈకళాజాత ప్రారంభించడం జరిగిందని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ సంస్థ తెలియజేసింది. ఐసీడీపీ కౌన్సిలర్ నాగలక్ష్మి, వైద్యారోగ్య, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊబలంక, కట్టుంగ గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 23**
రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో ఆత్రేయ పురం మండలం కట్టుంగ గ్రామంలో గోదావరి డెల్టా కాలువపై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. గన్నవరం కెనాల్ పై కట్టుంగ వద్ద 10 లక్షల రూపాయలతో పునర్మించనున్న అంకంపాలెం డీపీ ఇన్లెట్ కు శంకుస్థాపన చేశారు.ఉబలంక గ్రామం వద్ద డెల్టా కెనాల్ వద్ద పునర్మించనున్న కల్వర్ట్ నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యానందరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డెల్టా వైస్ చైర్మన్ కరుటూరు నరసింహారావు, తెలుగుదేశం నాయకులు నాథ, హరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో చేపల విక్రయాలు నిషేధం


**కాజులూరు, పెన్ పవర్,మే 23:**
బహిరంగ ప్రదేశాలలో చేపలు,మాంసం విక్రయాలను నిషేధించాలని గొల్లపాలెం గ్రామ పంచా యతీ కార్యదర్శి కె.రవి ప్రసాద్ అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి విచ్చల విడిగా చేపలు, మాంసం విక్రయాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ వ్యాపారుల వలన భారీ వర్షాల నేపథ్యంలో పరిశరాలు అస్తవ్యస్తంగా, తయారవుతున్నాయన్నారు. దీంతో అపారిశుధ్య వాతావరణ ఏర్పడి ప్రజలు అనారోగ్యాలపాలయ్యే ప్రమాదం తలెత్తిందన్నారు. అంతే కాకుండా వ్యాపారులు చేపలు, మాంసం వ్యర్థాలు ప్రక్కనే ఉన్న డ్రైనేజీలలో పడవేయటంతో నీటి ప్రవాహం నిలిచిపోయి, కొద్దిపాటి వర్షాలకే వీదులు,రహదారులు జలమయం అవుతున్నాయని వివరించారు,గ్రామంలోని మార్కెట్ సెంటరులో ప్రభుత్వం చేపలు, మాంసం విక్రయదారులకోసం ప్రతేక మార్కెట్ షెడ్లు నిర్మించినా, స్థానిక వ్యాపారులు వాటిని సద్వినియోగం చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ పాలకవర్గ తీర్మాణం మేరకూ బహిరంగ ప్రదేశాలలో చేపలు, మాంసపు విక్రయాలను తక్షణం నిషేదించాలని వ్యాపారులకు నోటీసులు జారీ చేసామన్నారు.వ్యాపారులు అవసరమైతే మార్కెట్ షెడ్లు వినియోగించు కోవాలని వారికి ఇచ్చన నోటీసులలో పలు అంశాలు సూచించడం జరిగిందన్నారు.ఇకపై చేపలు,మాంసం వ్యాపారులు బహిరంగ ప్రదేశాల్లో విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారన్నారు.

## కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ

### కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ సానా సతీష్ బాబు

**కాకినాడ.పెన్ పవర్ మే 23 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఎంపీల బృందం రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ని శుక్రవారం కలిసారు. ఆంధ్రప్రదేశ్ భారతదేశ రక్షణ, ఏరోస్పేస్ భవిష్యత్తులో కీలక భాగంగా ఎదగడానికి సమగ్ర రోడ్‌మ్యాప్ గురించి వారు చర్చించారు.థీమాటిక్ రక్షణ కేంద్రాలు,డిఆర్డీవో సంబంధిత ఎక్సలెన్స్ సెంటర్ల నుండి వ్యూహాత్మక మౌలిక సదుపాయాలు, విధాన ఆవిష్కరణల వరకు ఉన్న ప్రతిపాదనలతో, ఆంధ్రప్రదేశ్ ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదం చేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉందని నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తదుపరి ఆంధ్రప్రదేశ్‌కు పునరుత్పత్తి విద్యుత్‌లో నూతన అధ్యాయం లిఖించుటకు లక్ష్యంగా,కేంద్ర పునరుత్పత్తి శక్తి మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి ని కలిసిన ఎంపీ సానా సతీష్ బాబు .పియం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనలో రాష్ట్రానికి20 లక్షల ఎస్సి ఎస్టీ కుటుంబాలకు ఉచిత





రూఫ్‌టాప్ సోలార్ బీసీ కుటుంబాలకు సబ్సిడీతో అందుబాటులోకి ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 10,000 పైగా సోలార్ యూనిట్లు ఈ ప్రణాళికలతో వినియోగదారులపై భారం తగ్గించి,ఆర్థికంగా ముందుకు నడిపించే మార్గాన్ని సిద్ధం చేస్తున్నాం అని,శుభ్రమైన శక్తి ద్వారా సమగ్ర అభివృద్ధే మా లక్ష్యంఅని తెలిపారు. తదుపరి గౌరవ కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ని కలిసి,ఆంధ్రప్రదేశ్‌లో కరువు ప్రభావిత ప్రాంతాల్లో నీటి భద్రతను మెరుగుపరచడానికి సమర్థవంతమైన చర్యల గురించి చర్చించారు. పోలవరం-బనకచెర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి కేంద్రం నుండి పూర్తి మద్దతు కోరారు.ఈసమావేశంలో కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్ సహచర ఎంపీలతో కలసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పాల్గొనడం జరిగింది.

## స్మార్ట్ మీటర్లు వద్దు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మే23:**
విద్యుత్ స్మార్ట్ మీటర్స్ పేరుతో మీటర్ రీడర్లను రోడ్డున పడేయవద్దని, ఏ రాష్ట్రంలో లేని స్మార్ట్ మీటర్లు ఇక్కడ రుద్దడం దారుణమని సిపిఐ మండల కార్యదర్శి మండల నాగేశ్వరరావు కోరారు. మీటర్ రీడర్స్ పొట్టలు కొట్టొద్దని, వారికి సంస్థలోనే ప్రత్యామ్నాయం చూపి ఉద్యోగ భద్రత కల్పించాలని విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.జాకబ్, ప్రధాన కార్యదర్శి దుర్గయ్య డిమాండ్ చేశారు. తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఐ కార్యాలయంలో తాడేపల్లిగూడెం డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి ఇది ప్రజా ప్రయోజనాలకు అరిష్టమని, స్మార్ట్ మీటర్లను నేలకేసి కొట్టి పెడ బొబ్బలు పెట్టిన నారా లోకేష్ ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని గతంలో సంస్థ సిఎండి మీటర్ రీడర్స్ కు మినిట్స్ రూపంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, మీటర్ రీడర్స్ కు ఎస్క్రో ద్వారా వేతనాలు ఇవ్వని కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. సబ్ స్టేషన్లలో ఐటీఐ అర్హత




ఉన్న వారిని షిఫ్ట్ ఆపరేటర్ గాను, అలాగే వాచ్ అండ్ వార్డ్ గా నియమించాలని, నూతనంగా ఏర్పడినటువంటి సర్కిల్ ఆఫీసుల్లో మీటర్ రీడర్స్ అర్హతను బట్టి కంప్యూటర్ ఆపరేటర్స్ గాను, అటెండర్స్ గాను, వాచ్మెన్ గాను నియమించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రతి డివిజన్, సబ్ డివిజన్ పరిధిలో బ్రేక్ డౌన్ గ్యాంగ్ మీటర్ రీడర్స్ ను ఉపయోగించుకోవాలని, ఎం.ఆర్.టి లో స్కిల్డ్ అండ్ అన్ స్కిల్డ్ వర్కర్ గా నియమించాలని నాయకులు డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో 4,500 కుటుంబాలను రోడ్డున పడేయొద్దని తమకు న్యాయం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్ రెండు దశాబ్దాలు చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత లేదని, పిఎఫ్, భీమా, ఇఎస్ఐ అవేవి లేవని వారు విమర్శించారు. అనంతరం మీటర్ రీడర్స్ అసోసియేషన్ తాడేపల్లిగూడెం డివిజన్ గౌరవాధ్యక్షులుగా మండల నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా అశోక్, కార్యదర్శిగా వెంకట్, కోశాధికారిగా రామకృష్ణ నూతన కార్యవర్గం ఏర్పడింది. కార్యక్రమంలో శ్రీను, వెంకటరత్నం, శాస్త్రి, ప్రవీణ్, వెంకటరత్నం, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ బాబు ఎన్నిక

**కాజులూరు,పెన్ పవర్,మే23:**
కాజులూరు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడిగా చవ్వాకుల నారాయణ మూర్తిని పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం పార్టీ కార్యాల యంలో ఎన్నుకోవడం జరిగిందని టీడీపీ నేత చంద్రు వీర్రాజు చౌదరి తెలిపారు.అలాగే ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మేడిశెట్టి వీరవెంకట సత్య నారాయణ (పెద్ద)ను పార్టీ సభ్యులు ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీరిద్దరి ఎన్నిక అనంతరం పార్టీ నాయకులు వీర్రాజు చౌదరి,పేపకాయల బాబ్జి,సలాది సాయిబాబు,అంగర కృష్ణ, రెడ్డి శేషారావు,మంజేరు మాజీ ఎంపీటీసీ,జల్లి సత్యనారాయణ,దడాల నాగార్జున,తదితరులు ఘనంగా సన్మానించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

## ఎమ్మెల్యే సత్యానందరావు

### ప్రజా దర్బార్ లో163 ప్రజల నుండి వినతి పత్రాలు





**రావులపాలెం పెన్ పవర్ మే 23**

ప్రజల సమస్యలకు సరైన పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద గురు వారం ఎమ్మెల్యే బండారు ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం మార్గం చూపేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు.నేడు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో 163 వినతులు వచ్చినట్లు తెలిపారు.సమస్యలను బట్టి వాటి పరిష్కార సమయం ఉంటుందని అన్నారు.ప్రజలు ఇచ్చిన సమస్యల వినతులు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

### వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

# రామచంద్రమోహన్, ఎమ్మెల్యే సత్యానందరావు

### మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కృషి



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 23**

కోనసీమ తిరుమల క్షేత్రం విరాజిల్లుతున్న వాడపల్లి వెంకన్న ఆలయాన్నికి దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, గురు వారం సందర్శించారు. వీరిని ఆలయ ఆరే మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. దేవస్థానం ప్రాగణంలోని



వసతులను,సేవలను పరిశీలించారు.మాస్టర్ ప్లాన్ రూపకల్పన కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆలయానికి మరింత మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ రామచంద్రమోహన్,ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులను ఆదేశించారు.

# ఉపాధి హామీ బకాయిలు ఇప్పించండి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మే 23:**

ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు డిమాండ్ చేశారు. రామన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను అడిగి ఆయన తెలుసుకున్నారు. కూలీలు ఆరు ఏడు వారాలుగా పని చేస్తున్నా స్కూలు డబ్బులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాది హామీని నిర్వీర్యం చేయడానికి చూస్తుందన్నారు. అందుకే కూలీలకు డబ్బులు లేకపోవడం, ఫీల్డ్ అసిస్టెంట్లకే మూడు నాలుగు నెలలు జీతాలు ఇవ్వకపోవడం ఇవన్నీ జరుగుతున్నాయని తక్షణమే కూలీలకు వేతన బకాయిలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నాలుగు నెలలు జీతాలు బకాయిలు ఉన్నాయని వాటిని తక్షణమే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బాలికలు అభివృద్ధి చెందేలా కిశోరి వికాసం

**సీతానగరం, పెన్ పవర్, మే23:**

బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని సీతానగరం మండలంలోని ముగ్గళ్ళ అంగన్వాడీ టూలో సూపర్వైజర్ పీ. వరలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని,ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని



పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాపౌట్స్ తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ మరియమ్మ. పోషణ సాహితి మంజు. డ్వాక్రా వివో ఏ రూప, అంగన్వాడీ హెల్పర్స్ చిన్నారి, సూరబిబి ధనలక్ష్మి, దేవి, తదితరులు పాల్గొన్నారు ,

# జిల్లాలోని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ లు

## నిబంధనలకు అనుగుణంగా నడపాలి - ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారిణి లావణ్య

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 23:**

తూర్పు గోదావరి జిల్లా లోని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ లు నిబంధనలకు అనుగుణంగా పనిచేసే విధంగా చూడడానికి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో నైట్ పెట్రోలింగ్ నిర్వాహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని ఎక్సైజ్ స్టేషన్ లలో ఇన్స్పెక్టర్, సిబ్బంది వారి పరిధిలో ఉన్న షాపులు, బార్లు అన్ని నిబంధనలు పాటించే విధంగా రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహిస్తారని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సీహెచ్.లావణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇందులో భాగంగా సమయపాలన, విడి విక్రయాలు, ఎమ్మార్పీకి మించి అమ్మకాలు లేకుండా చూడటం, అనధికార సిట్టింగ్లను నివారించడం, షాపు పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచడం, షాపు నందు రికార్డులు సమర్ధవంతంగా నిర్వహించడం, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించటం వంటి ప్రధానమైన నిబంధనలు ఖచ్చితంగా అమలు అయ్యేందుకు చర్యలు, పర్యావరణ చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. ఇందుకుగాను ప్రతి కానిస్టేబుల్ కు మూడు లేదా నాలుగు షాపుల బాధ్యతను అప్పగించడం అయినదని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్, ఇన్స్పెక్టర్స్, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారని తెలియ చేశారు. మరింత పకడ్బందీగా నిర్వహించేందుకుగాను ఎక్సైజ్ "ఐ" అనే మొబైల్ అప్లికేషన్ కూడా త్వరలో ఎక్సైజ్ శాఖ తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ద్వారా మద్యం షాపు, బార్లలో జరిగే అన్ని కార్యకలాపాలను నేరుగా



పర్యవేక్షణ చెయ్యడం, ఈ నైట్ పెట్రోలింగ్ కార్యక్రమాన్ని ఉన్నతాధికారులై నటువంటి ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్లు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎక్సైజ్ నేరాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే మా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి కాల్ చేసి తెలియజేయవచ్చు అని విజ్ఞప్తి చేశారు. మద్యం షాపు లలో ఎటువంటి లైసెన్స్ నిబంధనలు ఉల్లంఘించినా, అటువంటి వారిపై చర్యలు తప్పవు అని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హెచ్చరించారు.

# రాయితీపై పశువుల దాణా పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్,మే23 :**

మండలంలోని పశు పోషకులకు 50 శాతం రాయితీపై పశువుల దాణాను స్థానిక పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే వెంకట్రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 24 మెట్రిక్ టన్నుల కామదేను కనికల దానాను పంపిణీ చేసామన్నారు. అలాగే ఈ దాణాలో 25 శాతం మాంసకృత్తులు ఉంటాయని,వీటి ద్వారా పాల దిగుబడి, వెన్న శాతం తగ్గకుండా ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి ఎల్ అనిత, డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్ వినోద్ కుమార్, స్థానిక నేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఆక్రమణలో ఉన్న స్మశాన వాటిక

# స్థలం గుర్తింపు

### తాహ సిల్దార్ సత్యనారాయణ

**రాజవొమ్మంగి, పెన్ పవర్ మే 23**

మండలం లోని రాజవొమ్మంగి గ్రామ శివారు క్రింద వీధి కోనేరు వద్ద 27 సెంట్లు స్మశాన వాటిక స్థలం గుర్తించినట్లు తాహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ రికార్డులలో నమోదు కాబడిన స్మశాన వాటిక స్థలం కొన్ని దశాబ్దాల కాలం నుండి ఆక్రమణలకు గురైనెట్లు ఆయన తెలిపారు. గ్రామస్తులు దహన సంస్కారాలకు స్థలం లేదని రెవిన్యూ అధికారులకు తెలపడంతో స్థలాన్ని గుర్తించడం జరిగిందని తాహసిల్దార్ సత్యనారాయణవివరించారు.



### సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనకు

# అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

## సంక్షేమ పథకాలు విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 23:**

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని, స్కూల్స్ ప్రారంభించే నాటికి ఆయా పనులు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో, అంగన్వాడీ కేంద్రాలలో వసతుల కల్పనపై, పివిజిటి గ్రూపులకు గృహ నిర్మాణ పనులు చేపట్టడంపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ బడి బయట పిల్లలను గుర్తించి, డ్రాపౌట్ లు ఎక్కువగా గల ప్రాంతాల్లో తిరిగి స్కూల్ లకు వొచ్చేలా వారికి వసతి గృహాలలో సీట్ల కేటాయింపు జరపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందు కోసం ప్రత్యేక డ్రైవ్ లు చేపట్టాలని, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని హాస్టళ్లలో చేర్పించాలని చెప్పారు. విడాకులు తీసుకున్న, విదేశాలకు వెళ్లిన మహిళల పిల్లలు, అనురక్షిత వాతావరణంలో ఉన్న ఆడ పిల్లలను గుర్తించి హాస్టళ్లలో చేర్పించాలన్నారు. తక్కువ పిల్లలు ఉన్న వసతి గృహాలను గుర్తించి హేతుబద్ధీకరించాలని సూచించారు. అన్ని వసతి గృహాలలో టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. వసతి గృహాలలో చేపట్టి పూర్తయిన పనులకు సంబంధించి వినిమయ ధృవీకరణ పత్రం (యుటిలైజేషన్ సర్టిఫికెట్ల) ను ఇవ్వాలని ఆదేశించారు.పీఎం - జన్మాన్ పథకం, ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాల సేవల అమలు చేస్తున్న పురోగతిపై కలెక్టర్ పి.ప్రశాంతి సమీక్ష నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లాలో పివిటిజి లుగా చెంచు కమ్యూనిటీకి చెందిన 399 మంది జనాభా ఉన్నారనీ, వీరందరికీ ఆధార కార్డులు, రేషన్ కార్డులు, కుల ధృవీకరణ పత్రం, ఆరోగ్యశ్రీ కార్డులు, ఆయుష్మాన్ కార్డులు ఉన్నాయా, లేదా, వ్యక్తుల వారిగా సమగ్ర డేటా సేకరణ చేపట్టడం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. సంబంధిత కార్డులు లేని వారికి వెంటనే సర్టిఫికెట్స్ ఇప్పించేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత కలిగిన వారికి దివ్యాంగ పింఛన్లు సదరం ధ్రువపత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని, స్వంత ఇంటి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు కేటాయించాలని ఆదేశాలను ఇవ్వడం జరిగింది. బడి ఈడు



పిల్లలను గుర్తించి అందరిని బడిలో చేర్పించాలి అని, అంగన్వాడీ వయస్సు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించే విధంగా చర్యలు, ఒక కిలో మీటర్ పరిధిలో స్కూల్, అంగన్వాడీ కేంద్రం లేకపోతే అటువంటి హాబిటేషన్ లలో వాటిని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. యువతను గుర్తించి, వారి ఆసక్తి మేరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం కింద జాబ్ కార్డు జారీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూత్ వారిని గుర్తించి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లు ఇప్పించి ఉపాధి అవకాశం కల్పించాలి అని సూచించారు. స్వయం సహాయక సంఘాలలో మహిళలు సభ్యత్వం కలిగి ఉన్నారో లేదో పరిశీలన చేసి, రుణాలు ఇవ్వడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. జలజీవన్ మిషన్, ఇంటికి విద్యుత్ సదుపాయం, జీవనోపాధి కల్పన, చేపల పెంపకంనకు సంబంధించి పంచాయతీ అధీనంలో ఉన్న చెరువులలో చేపలు పట్టి అమ్ముకునేందుకు అనుమతులు సంబంధిత ఆయా జిల్లా, డివిజన్ స్థాయి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి ఎమ్.ఎస్.శోభా రాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి కె.ఎన్.జ్యోతి, జిల్లా వెనుకబడిన వర్గాల సంక్షేమ అధికారిణి బి.శశాంక, ముఖ్య ప్రణాళిక అధికారి, జాయింట్ డైరెక్టర్ ఎల్.అప్పలకొండ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ను కలిసిన జనసేన ఇన్ఛార్జ్



**జగ్గంపేట, పెన్ పవర్, మే 23:** కాకినాడ జిల్లా బిందుమాధవ్ ను శుక్రవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకు రమేష్ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై ఎస్పీతో చర్చించారు.

# రామానాయుడుని కలిసిన లీలాకృష్ణ

**మండపేట. పెన్ పవర్. మే 23:** రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ను ఏపీ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్, మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ చార్జి వేగుళ్ళ లీలాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన తొలిసారిగా విజయవాడ క్యాంపు కార్యాలయంలో రామానాయుడుని కలిసి పుష్పగచ్ఛాన్ని అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లీలాకృష్ణకు రామానాయుడు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట. పెన్ పవర్.మే 23 :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత అంశాలపై, డ్రైనేజి వివిధ సమస్యలపై, రీ సర్వే లో ఇబ్బందులకు సంబంధిత అర్జీలు వచ్చాయన్నారు. అర్జీలపై పూర్తి స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు.

# ప్రేమను పంచే మహోన్నతుడు ఏసు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 23 :** పాపులను సైతం శుద్ధిచేసి అందరికీ ప్రేమను పంచే మహోన్నతుడు ఏసు అని యుపిఏ తాడేపల్లిగూడెం చైర్మన్ జ్యోతి రెవరెండ్ జ్యోతి ఆనంద్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రావుపాలెంలో శుక్రవారం అపోస్టులు చర్చిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చి నిర్వాహకులు కె సామ్యూల్పాల్ ఎంతో మంది విశ్వాసులకు రక్షణగా ఉండేందుకు నీలాద్రిపురం, కొంద్రుప్రోలు, కొత్త కాలనీలతోపాటు వెంకట్రావుపాలెంలో చర్చి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జి జ్యోతి ఆనంద్. సుస్మితలను, నిర్వాహకులు సామ్యూల్పాల్, హెప్సిబాలను విశ్వాసులు సత్కరించారు.

# మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆర్డీవో

**ఆలమూరు, పెన్ పవర్,మే 23 :** మండలంలోని కొత్తపేట ఆర్డీవో పి శ్రీకర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా మండల కేంద్రమైన ఆలమూరులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న చెరువు పూడిక తీత పనులను ఆయన పరిశీలించారు. మస్త్రాల్ల సంఖ్యకు అనుగుణంగా కూలీల సంఖ్య ఉందో లేదోనని తనిఖీ చేశారు. ఉపాధి పనులు చేసే సమయంలో కల్పిస్తున్న సౌకర్యాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు నిర్దేశించిన కొలతల ఆధారంగా పనులు చేయించాలని, నిర్వహణలో ఆలస్యం వహిస్తే



సహించేది లేదని ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. అలాగే గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం పెదపళ్లలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఆవరణంలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించి, ఫార్మసి రూమ్ లో మందుల సరఫరా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ శివారుణ ఉన్న గైల్ ఇండియా లిమిటెడ్ సమస్థను పరిశీలించి నో డ్రోన్ ఏరియాగా పరిగణించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, మాజీ జడ్పిటిసి రామానుజుల శేషగిరిరావు, డిప్యూటీ తాసిల్దార్ టి సుబ్బరాజు, ఎంపీడీవో ఏ రాజు,డాక్టర్ సాయి కిషోర్, ఏపీఓ అరుణకుమారి, హెల్త్ ఎగ్జిక్యూటర్ ఏవివి రాజా, గ్రామ కార్యదర్శి వేణి, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## పెంటకోట నాగబాబు కుమారుడికి

# ముద్రగడ పరామర్శ



**కిర్లంపూడి, పెన్ పవర్, మే 23:** జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు కుమారుడు పెంటకోట పృధ్వీఅభిని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు శుక్రవారం సాయంత్రం పరామర్శించారు.పృధ్వీఅభి ఇటీవల కాలుకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబులు జగపతినగరంలోని పెంటకోట నాగబాబు ఇంటికి వెళ్లి అభిని పరామర్శించి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట శరకణం భద్రం, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, పెంటకోట శ్రీరాములు, శరకణం తాతాజీ, శరకణం పెదకాపు,మద్దాల రాంబాబు, శరకణం రాజబాబు, యల్లపు నానాజీ,శరకణం సంతోష్,దాడి పెదబుజ్జి,మండపాక చలపతి,తదితరులు ఉన్నారు.

# మద్యం షాపుల వారు నిబంధనలు పాటించాలి

## ఎక్సైజ్ సీఐ మణికంఠ రెడ్డి... మద్యం షాపులలో సమయపాలన తప్పనిసరి

**పెనుమంట్ర, పెన్ పవర్,మే-23:** మద్యం షాపులలో సమయపాలన మరియు ఎమ్మార్పీ ధరలుకు అమ్మకం, ఇతర అన్ని నిబంధనలు ఖచ్చితంగా అమలు జరిగేలా నిరంతరం నిఘా ఉంటుందని తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రాత్రి నిర్దేశించిన సమయమునకు మద్యం షాపులు మూసివేసేలా మరియు నిర్ణీత సమయమును కంటే ముందు మద్యం షాపులు తీయకుండా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. దుకాణాల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీని కొరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతీ మద్యం షాపుకు ఒక కానిస్టేబుల్ లేదా హెడ్ కానిస్టేబుల్ ను బాధ్యులను చేశామని తెలిపారు. మద్యం షాపులలో వినియోగదారులకు అందించే మద్యం యొక్క నాణ్యతను నిరంతరం పరిశీలించటం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి నెల ప్రతీ షాపు నుండి మద్యం బాటిల్ ను శాంపిల్ తీసి ల్యాబ్ కు పంపించి పరిశీలించడం జరుగుతుందని అన్నారు.



# ధాన్యం లోడు ట్రాక్టర్ మినీ వ్యాన్ పై బోల్తా



**ఆలమూరు, పెన్ పవర్,మే23 :** ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ మినీ వ్యాన్ పై బోల్తా పడింది.ఈ ఘటన మండలంలోని జొన్నాడ 216 (ఏ) నెంబర్ గల జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. రావులపాలెం వైపు నుండి మడికి వైపుకు వెళ్తున్న ఈ ట్రాక్టర్ జొన్నాడ ఫ్లైఓవర్ వద్ద హెచ్పి పెట్రోల్ బంక్ సమీపానికి వచ్చేసరికి ట్రాక్టర్ ట్రాలీ పైకి లేచి అటువైపుగా వెళుతున్న మినీ వ్యాన్ పై బోల్తా పడింది. ప్రమాదంలో రెండు వాహనాలు ధ్వంసమయ్యాయి.సర్వీస్ రోడ్లను ఫ్లై ఓవర్ సిబ్బంది సరైన రీతిలో మరమ్మత్తులు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వరుసపు నీటితో మునిగిపోయాయి. రోడ్డుకి గుంతలు ఏర్పడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.దీంతో ధాన్యం మొత్తం రహదారిపై పడడంతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. హైవే, పోలీస్ సిబ్బంది సహకారంతో ట్రాఫిక్ ను నియంత్రించి, సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి అపాయము జరగలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫ్లై ఓవర్ పనులు పూర్తిచేసి ప్రతిరోజు జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుచున్నారు.

# బాలలు విద్యాభ్యాసంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## సిడిపిఓ గజలక్ష్మి

**ఆలమూరు, పెన్ పవర్,మే23 :** బాలలు ఉత్తమ విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సిడిపిఓ ఏ గజలక్ష్మి అన్నారు. మండలంలోని చెముడులంక పంచాయతీ కార్యాలయంలో బాలల హక్కులు వాటి సంరక్షణ చట్టంపై ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోరి బాలికలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ కిషోరి వికాసంలో భాగంగా విద్య హక్కు



చట్టంపై శిక్షణ ఇచ్చారు. అలాగే కిశోరీ బాలికలకు ఫోక్సో చట్టంపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలల మనుగడ, వారి సంరక్షణ, భాగస్వామ్యం, అభివృద్ధిని, సార్వత్రిక హక్కులను ఆకాంక్షిస్తూ వారు వివరించారు. అలాగే పుట్టిన ప్రతి ఒక్కరికి గుర్తింపు అవసరమన్నారు. అందుకు శిశువు దగ్గర నుంచి ఐదేళ్ల లోపు బాలల వరకు ప్రతి ఒక్కరికి ఆధార్ ఎన్రోల్మెంట్ తప్పకుండా చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎంఎస్కేలు బి.శాంతి, సాధనలు ఐసిడిఎస్ సూపర్వైజర్ బి వరలక్ష్మి దేవి, విఎఎ లు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి ఏఎన్ఎంలు బి.మంగాదేవి, యు జ్యోత్స్నారాణి, అంగన్వాడీలు యు సుశీల, కె సూర్య కుమారి, జి సత్యవతి, వి రామలక్ష్మి, కె.జ్యోతి, ఆశాలు, కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక వికాసాన్ని పొందవచ్చు



**ఆలమూరు, పెన్ పవర్,మే23 :** మానవ మనుగడలో భాగంగా మానసిక వికాసం పెంపొందించుకోవడానికి యోగ ఎంతో దోహదపడుతుందని ఇంచార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో ముందుగా అధికార యంత్రాంగానికి శుక్రవారం అవగాహన సదస్సు జరిపి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక స్థిరత్వానికి యోగాను నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూ పాటించాలని అన్నారు. అప్పుడే మన ఆరోగ్యం మన అదుపులో ఉంటుందని ఆయన సూచించారు. ఈ యోగాకు వయోపరిమితి లేదని, బాలల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు పాటించవచ్చని ఆయన అన్నారు. అలాగే మండల పరిధి 18 గ్రామాలలో స్థానిక అధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా యోగ ఉపాధ్యాయులు సత్తిరాజు హాజరై యోగ ఏలా చేయాలనే విధానం ద్వారా పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.అప్పాజీ, మండపరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, ఏపీఎం ధనరాజు,ఏపీఓ అరుణకుమారి, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

## ఎంపీ పాకా సత్యనారాయణ కలిసిన

# భాజపా నేతలు

**ఆలమూరు, పెన్ పవర్,మే 23:** ఇటీవల కూటమి తరపున రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాకా సత్యనారాయణను శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



జిల్లాకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. కోనసీమ జిల్లా పార్లమెంటు కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, కొత్తపేట నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ఆలమూరు మండల ప్రధాన కార్యదర్శి కట్టా సత్య ప్రసాద్, అంబాజీపేట మండల అధ్యక్షులు కముజు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


**ఇ-ప్రొక్యూర్మెంటు షార్టు టెండరు నోటీసు**
**గొల్లప్రోలు**
**నగరపంచాయితీ కార్యాలయం**
**ఆర్.ఓ.సి.నెం.307/2022-ఇ1, తేది.23-05-2025**

గొల్లప్రోలు నగరపంచాయితీ స్టేట్ ఫైనాన్స్ కమీషన్ గ్రాంటు పని రెండవ పిలుపు మరియు సాధారణ నిధులకు సంబంధించిన 2 పనులు మొదటి పిలుపు రూ.18.00 లక్షలు విలువ గల 3 పనులను చేపట్టుటకు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్మెంటు పద్ధతిన ఆన్లైన్ టెండర్లు పిలుపు ఈ క్రింది చూపవడిన షెడ్యూలు ననుసరించి ఇందుతో టెండరు ప్రకటన జారీ చేయడమైనది. మిగిలిన వివరములు www.apeprocurement.gov.in నందు తెలుసుకొనవచ్చును.

బిడ్డు డాక్యుమెంట్లు డౌన్ లోడు ప్రారంభ తేది. 24-05-2025 సమయం: 11.00 A.M నుండి
బిడ్డు డాక్యుమెంట్లు డౌన్ లోడు ఆఖరు తేది. 31-05-2025 సమయం:03.00 PM వరకు
బిడ్డు డాక్యుమెంట్లు తీసుకొటకు ఆఖరు తేది. 31-05-2025 సమయం: 04.00 PM వరకు
ప్రైస్ బిడ్డు ఓపెన్ చేయు తేది. సమయం: 05.00 P.M లకు. 31-05-2025

**కమిషనర్**
**గొల్లప్రోలు నగర పంచాయతీ.**

## ప్రజలను రక్షించేందుకు మెడికల్ క్యాంపులు దోహదం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 23:**
వాతావరణ పరిస్థితుల్లో అనేక మార్పుల రీత్యా ప్రస్తుతం ప్రజలను పట్టి పీడిస్తున్న అనేక రోగాల నుండి ప్రజలను రక్షించేందుకు మెగా మెడికల్ క్యాంపు లు ద్రోహద పడుతాయని రాష్ట్ర విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం క్రైండ్నెస్ లైన్స్ క్లబ్, ఆశ్రమ హాస్పిటల్ ఏలూరు ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ తాడేపల్లిగూడెం జువ్వలపాలెం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గట్టి మాణిక్యాలరావు, పాలూరి వెంకటేశ్వరరావు, పాలూరి బలుసులు చాపల రమేష్, అడ్డగర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దాసు సంక్షేమ సంఘం ఎన్నిక

### అధ్యక్షుడిగా పున్నేశ్వరరావు ఏకగ్రీవం

**టీ నర్సాపురం,పెన్ పవర్, మే 23:**
వెంకటాపురం, బొర్రంపాలెం గ్రామాల దాసు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకటాపురం గ్రామానికి గజ్జెలపున్నేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం వెంకటాపురం గ్రామంలో సంఘం సమావేశం నేలటూరి సత్య మాస్టారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలలో పున్నేశ్వరరావు సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షులు తిరుక్కోళ్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జెట్టి అరుణ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా తిరుక్కోళ్లూరి రాఘవేంద్రరావు, కోశాధికారి మొగరాజు శేషు, క్రియాశీలక సభ్యులుతిరుక్కోవల్లూరి సామ్రాజ్యం,జెట్టి నరసింహారావు,వీధి అశోక్,బట్టు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పల్లం రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దాసు ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



ప్రతి ఒక్కరుసాంప్రదాయపునరుద్ధరణకు అంకితంగాపని చేయాలన్నారు. నూతన అధ్యక్షుడుపునేశ్వరరావు మాట్లాడుతూ సభ్యుల అందరి సహకారంతో సంఘ సంక్షేమానికి కృషిచేస్తాననితెలిపారు. ఈకార్యవర్గం ఏర్పాటుకు కృషి చేసిన దాసు సంక్షేమ పెద్దలు పల్లం రవికుమార్ కు, నేలటూరి సత్యనారాయణకు (ద్వారకాతిరుమల), కోరం నరేష్ (అచ్చన్నపాలెం-నల్లజర్లమండలం) కు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోజీలుగుమిల్లిసంఘం పెద్దలు పాముల వరప్రసాద్, జెట్టి రామకృష్ణ, పోలుకొండ నరసింహ, తిరుక్కోవల్లూరి లోహిదాస్, గజ్జల సుబ్రహ్మణ్యం, సముద్రపు కోటేశ్వరరావు (బ్యాంకు ఉద్యోగి) , తిరుక్కోవల్లూరి భారతి, తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం పీసా ఉపాధ్యక్షుడిగా శివరామకృష్ణ



**గంగవరం, పెన్ పవర్, మే 23:**
గంగవరం పీసా కమిటీ ఉపాధ్యక్షుడిగా పరిశిక శివరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ అధ్యక్షతన పీసా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాపీసా ఉపాధ్యక్షులు కార్యదర్శుల ఎన్నికను ఎన్నికల అధికారి తాసిల్దార్ శ్రీనివాసరావు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా శివరామకృష్ణ కార్యదర్శిగా పిల్లా చిన్ని బాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు ,డిప్యూటీ ఎండిఓ నరసింగరావు, ఎస్సై వెంకటేష్ ,ఉపాధి హామీ ఏపీవో ప్రకాష్ ,మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ పంచాయతీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ: కలెక్టర్ దినేష్ కుమార్

### పిజిఆర్ఎస్‌కు 89 ఫిర్యాదులు స్వీకరణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పాడేరు, మే 23:**
జిల్లాలో భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి పదేపదే భూ సమస్యలపై ఫిర్యాదులు రావడం నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఐటిడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డీఆర్ఓ కె. పద్మలతలతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన 89 మంది అభ్యర్థుల ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు మ్యుటేషన్ ప్రక్రియను చురుకుగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ శాఖలలో అపరిష్కృతంగా ఉన్న ఫైళ్లపై సంబంధిత అధికారులకు తక్షణం చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.

**వివిధ మండలాల నుండి వచ్చిన ప్రధాన ఫిర్యాదులు:**
హుకుంపేట మండలం శోభకోట పంచాయతీ ఈదుల గొంది గ్రామస్థులు బీటీ రోడ్డుల నిర్మాణం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. జి.కె. వీధి మండలం అంతాడ గ్రామ పంచాయతీకి చెందిన కాకరపాడు గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని కాకిరి బాలన్న, జి. నీలమ్మలు విజ్ఞప్తి చేశారు. పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ వరంకుర పివిటిజి గ్రామానికి రహదారి అవసరమని ఎం. సన్యాసిరావు, కె. బాబూరావు లు వినతి పత్రాలు అందజేశారు. అరకువ్యాలీ మండలం పెదలబుడు సర్పంచ్ పెట్టేలి దాసుబాబు చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల 250 ఎకరాల సాగునీరు సమస్య పరిష్కారమవుతుందన్నారు. ముంచంగిపుట్టు మండలం చిన్న సిందిపుట్టు గ్రామానికి 2015లో నిర్మించిన అంగన్వాడీ భవనానికి బిల్లు మంజూరు చేయాలని కిల్లో రాంబాబు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, గిరిజన అధికారి ఎల్. రజని, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, రహదారులు-భవనాల శాఖ అధికారి బాల సుందరబాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ జవహార్ కుమార్, పంచాయతీరాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, తహసీల్దార్ వి. త్రినాధరావు నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్ఓ

**కాకినాడ.పెన్ పవర్ మే 23 :**
జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు..ఎన్నికల అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వారిగా ఎలక్ట్రోరోల్ సంఖ్య, నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలుబీ బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు నియామకం, శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఆధార్ నెంబర్ కు ఎలక్ట్రోరల్ అనుసంధానం చేయడం వంటి అంశాలను ఈ సందర్భంగా ఆయన..రాజకీయ పార్టీలు ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్ఠం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు,సలహాలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు,తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల తరలింపు,నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు



అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తుమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలన్నారు. కాకినాడ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,లక్షల 37, 740 మంది ఓటర్ల ఉన్నారన్నారు. ఇందిలో 1000-1200 మంది ఓటర్లు 583పోలింగ్ కేంద్రాల్లోనూ, 1200పైన ఓటర్లు 282 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని ఆయన తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 800-1200 మంది ఓటర్ల ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి విభాజించటం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైనన్ని అన్ని సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని డీఆర్వో తెలిపారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్.అప్పారావు (బీఎస్పీ), కె. కృష్ణమోహన్(ఆప్), ఆర్. వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), పీ.రవి కిరణ్ (భాజపా), డీ.శేషబాబ్జీ ( సీపీఎం), ఎ. సత్యనారాయణ (జనసేన) పీ.కృష్ణ(కాంగ్రెస్) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి మేనేజర్‌గా గౌరమ్మ

**రాజవొమ్మంగి, పెన్ పవర్ మే 23**



రాజవోమ్మంగి జిసిసి మేనేజర్ గా కే గౌరమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే కార్యాలయంలో ఇప్పటి వరకు అకౌంటెంట్ గా విధులు నిర్వహించిన గౌరమ్మకు పదోన్నతి కల్పించారు. అలానే సీనియర్ సేల్స్ ఉమెన్ గా సూపర్ బజార్ నిర్వహిస్తున్న డి.మాత యమ్మకు కార్యాలయ అకౌంటెంట్ గా పదోన్నత కల్పించడం జరిగిందని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ గౌరమ్మ తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ మేనేజర్ గా విధులు నిర్వహించిన విజయలక్ష్మి అడ్డతీగల బదిలీపై వెళ్లారు.

## ఐదుగురు గంజాయి కలిగిన వ్యక్తులు అరెస్ట్



**ఆలమూరు, పెన్ పవర్,మే23 :**
ఐదుగురు గంజాయి కలిగిన వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేసి, రిమాండ్ కోసం కోర్టుకు తరలించారు. సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్సై ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పెదపళ్ళ గ్రామ శివారులో ఉన్న స్మశాన వాటిక దగ్గర శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో గంజాయి కలిగిన వ్యక్తులు ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు. వెంటనే సిబ్బందితో దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారి దగ్గర ఒక్కొక్కరు వద్ద 100 గ్రాముల చొప్పున గంజాయి మొత్తం 500 గ్రాములు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈమేరకు ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసి, రిమాండ్ కోసం కోర్టుకు తరలించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## వైభవంగా సువర్చలా ఆంజనేయ స్వామి కళ్యాణం



**కె గంగవరం పెన్ పవర్ మే 23:**
కే గంగవరం మండలం కోటిపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి కళ్యాణం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. పప్పుల గవరరాజు దంపతులు పీటలమీద కూర్చుని ఆలయ అర్చకులు పెద్దింటి లక్ష్మణాచార్యులు స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ఆలయ అర్చకులు వివరిస్తూ సాధారణంగా ఆంజనేయస్వామి అన్నిచోట్ల ఒక్కరే ఉంటారు కోటిపల్లిలో మాత్రం సువర్చలా సమేతంగా కొలువై ఉన్నాడన్నారు. ఈ విధంగా ఉండటం రాష్ట్రంలోనే అరుదుగా అని తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

### విజయవంతంగా నిర్వహణకు సిద్ధంగా అధికారులు

### ప్రధాన వేదికగా విశాఖ ఆర్కే బీచ్ -జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, మే 23:**
జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేయనున్న ప్రధాన వేదిక వద్ద 15,000 మందికి పైగా పాల్గొంటారని, అలాగే పార్కు హోటల్ వరకు మొత్తం 50,000 మంది యోగా సాధనలో భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు. ప్రతి వంద మీటర్లకు వెయ్యి మంది చొప్పున కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేసి, వాటికి అనుగుణంగా మ్యాపులు, సూచిక బోర్డులు, వాహన పార్కింగ్ సూచనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బీచ్ నుంచి భీమిలి వరకు గూగుల్ మ్యాప్ ఆధారంగా ఖాళీ ప్రదేశాల గుర్తింపు, వేదికల ఏర్పాటు కోసం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 2.5 లక్షల మంది పాల్గొనేలా దశల వారీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, జివిఎంసి, పోలీస్ శాఖ, ఇతర జిల్లా స్థాయి అధికారులు, జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

**జగ్గంపేట, పెన్ పవర్, మే 23:**
స్థానిక గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ప్రభుత్వం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ రూ.61 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదల కడుపు నింపిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసివేసింది. ఈ పథకం నిలుపుదల ద్వారా వేలాదిమంది నిరుపేదలు, కార్మికులు, కర్షకుల కడుపుకొట్టింది. మళ్లీ



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఏజెన్సీ ముఖద్వారం జగ్గంపేటలో కూడలి ప్రాంతంలో నిత్యం ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారని వైద్యం కోసం, వారపు సంతల కోసం వస్తూ చేతిలో డబ్బులు లేకపోవడం, ఇంటి వద్ద క్యారేజీ సమకూర్చలేని పరిస్థితుల్లో ఉన్నవారికి గతంలో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ద్వారా అతి స్వల్ప ధరకే ఆహారం ఈ అన్న క్యాంటీన్ ఉపయోగపడుతుందని ఉద్దేశంతో నూతన క్యాంటీన్ భవనాన్ని నిర్మించడానికి ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్షయపాత్ర ఆధ్వర్యంలో సరఫరా చేసిన ఆహారాన్ని రూ.5కే ఉదయం అల్పాహారం, రూ.5కే మధ్యాహ్నం లంచ్, రాత్రిపూట రూ.5కే డిన్నర్ ద్వారా పేదలకు ఆహా రం అందిస్తుందని నవీన్ అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఉచిత అన్న కాంటీన్ నిర్వహిస్తున్నామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పురం శెట్టి శివాజీ, పబ్లిక్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ డి ఈ ఈ గంగరాజు, ఏ ఈ సురేంద్ర, బచ్చుల సుధీర్, దాపర్తి సీతారామయ్య, ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, బద్ది సురేష్, మారిశెట్టి రాధా, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు, కోడూరి రమేష్, ఎండి కాజా, పంచాయతీరాజ్ డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా జిల్లా మహానాడు

### విశాఖకు ప్రపంచ గుర్తింపుకి చంద్రబాబు కృషి : గండి బాబ్జి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ మే 23 :**
జిల్లా మహానాడు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగ్గా, విశాఖను ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయడంలో సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహానాడు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భీమిలి శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ, సింహాచలం పంచ గ్రామాల సమస్యపై తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ అంశాన్ని మహానాడు వేదికపై కూడా ప్రస్తావించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, శాసనమండలి విప్ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మేయర్ పీలా శ్రీనివాసరావు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించగా, గత మూడు సంవత్సరాల్లో మృతి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తల కోసం మౌనం పాటించారు. పూర్వ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.



# నకిలీ ఇన్‌వాయిస్‌లు - రూ.643.81 కోట్ల మోసం బట్టబయలు

- అతి పెద్ద స్కాం ను ఛేదించిన
- డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్టి ఇంటెలిజెన్స్
- విశాఖపట్నం యూనిట్
- ప్రధాన నిందితుడు అరెస్ట్




**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విశాఖపట్నం, మే23:** రూ.643.81 కోట్ల విలువైన నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి రూ.115.88 కోట్ల జీఎస్టీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి పాల్పడిన మాస్టర్‌మైండ్‌ను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జి ఏస్ టీ ఇంటెలిజెన్స్ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్టి ఇంటెలిజెన్స్ ), విశాఖపట్నం జోనల్ యూనిట్ అరెస్ట్ చేసింది.
అబూబకర్ సిద్ధిక్ సయ్యద్ అనే వ్యక్తి దొంగ ఐడెంటిటీలను ఉపయోగించి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో 302 కి పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి నకిలీ వ్యాపార లావాదేవీలు నడిపినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీలు కేవలం కాగితాలపై మాత్రమే ఉండగా, ఎలాంటి సరుకుల సరఫరా లేకుండానే బోగస్ ఇన్‌వాయిస్‌లు జారీ చేయబడ్డాయి.
జి ఏస్ టీ చట్టంలోని సెక్షన్ 69 కింద, నిందితుడిని బెంగళూరులో అరెస్ట్ చేసి ట్రాన్సిట్ రిమాండ్ తీసుకుని విశాఖపట్నంకు తరలించారు. అనంతరం ఆయనను గౌరవనీయ ఆర్థిక నేరాల న్యాయస్థానం ముందు హాజరుపరిచగా, కోర్టు 14 రోజుల న్యాయహిరాసత విధించింది.
ఈ ఆపరేషన్‌లో నకిలీ కంపెనీల ముఠా, అవి జరిపిన పెద్ద ఎత్తున పన్ను మోసాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్టి ఇంటెలిజెన్స్ అధికారులు విజయవంతంగా బయటపెట్టారు. పన్ను చెల్లింపుల మోసాన్ని అడ్డుకునేందుకు ఈ అరెస్ట్ కీలకంగా మారిందని అధికారులు తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

- విజయవంతంగా నిర్వహణకు సిద్ధంగా అధికారులు
- ప్రధాన వేదికగా విశాఖ ఆర్కే బీచ్ %-% జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్విశాఖపట్నం, మే 23:** జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేయనున్న ప్రధాన వేదిక వద్ద 15,000 మందికి పైగా పాల్గొంటారని, అలాగే పార్కు హెూటల్ వరకు మొత్తం 50,000 మంది యోగా సాధనలో భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు.
ప్రతి వంద మీటర్లకు వెయ్యి మంది చొప్పున కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేసి, వాటికి అనుగుణంగా మ్యాపులు, సూచిక బోర్డులు, వాహన పార్కింగ్ సూచనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. %=ఖ% బీచ్ నుంచి భీమిలి వరకు గూగుల్ మ్యాప్ ఆధారంగా ఖాళీ ప్రదేశాల గుర్తింపు, వేదికల ఏర్పాటు కోసం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నారు.
జిల్లా వ్యాప్తంగా 2.5 లక్షల మంది పాల్గొనేలా దశల వారీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, జివిఎంసి, పోలీస్ శాఖ, ఇతర జిల్లా స్థాయి అధికారులు, జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఎందరికో ఉపాధి చూపిస్తూ ఆపద్బాంధవుడుగా మారిన వెలగా వెంకటకృష్ణారావు....



**నాతవరం,పెన్ పవర్ (మే 23)** టిడిపి యువ నాయకుడు, పారిశ్రామికవేత్త వెలగా వెంకటకృష్ణారావు నాతవరం మండలంలో తెలియని వారు ఎవరు ఉండరు. ఈయన గత 14 సంవత్సరాలుగా మండలంలో వివిధ ప్రాంతాల్లో జీడిపిక్కల పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మండలంలో శృంగవరం,ఎంబి.పట్నం,నాతవరం,మర్రిపాలెం గ్రామాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 500 మహిళలకు పైగా ఫ్యాక్టరీల్లో ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఉపాధి కోసం వచ్చే వారిని కాదనకుండా వారికి ఉపాధి చూపించడం, పని రాని వారికి స్వయంగా శిక్షణ ఇవ్వడం చేస్తున్నారు. ఈయన ఎన్నో కుటుంబాలకు ఉపాధి చూపిస్తూ అందరి మన్ననల పొందుతూ ఆపద్బాంధవుడిగా మారారు.

# ప్రెస్ క్లబ్ నిబంధనలు ఏంటి ?




**అరకులోయ పెన్ పవర్ 23:** ప్రెస్ కౌన్సిలింగ్ ఆఫ్ ఇండియా నిబంధనలు ప్రకారం ప్రెస్ క్లబ్ పరిధిలో పత్రికా యూనియన్ సంఘాల సభ్యులందరూ కలిసి ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహిస్తారు.
ఎన్నికలు రెండేళ్లకు ఒకసారి, గరిష్టంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. వివిధ ప్యానల్ లుగా ఏర్పడి జర్నలిస్టులు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తారు. ప్రెస్ క్లబ్ పరిధిలో అన్ని పత్రిక సంఘాల సభ్యులు టీవీ చానెల్స్, ప్రెస్ క్లబ్ పరిధిలో పత్రికల ఎడిటర్లు, స్టేట్ బ్యూరోలు, రిపోర్టర్లు, సీనియర్ పాత్రికేయులు అందరికీ సభ్యత్వం ఉంటుంది. ప్రెస్‌క్లబ్‌లో పరిధిలో ఎంతమంది పాత్రికేయులు ఉన్నారో తెలుసుకొని ఓటరు జాబితా తయారు చేస్తారు. వివిధ రాష్ట్రస్థాయి పత్రిక సంఘాల నాయకులు కలిసి ఓటరు జాబితా తయారుచేస్తారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలలో, ఆయా ప్రెస్ క్లబ్ సభ్యులు మీడియా సభ్యులు ఓటర్లుగా ఉంటారు. సాధారణంగా, ప్రెస్ క్లబ్ సభ్యత్వం కలిగిన పాత్రికేయులు మీడియా ప్రతినిధులు ఓటు వేసే హక్కును కలిగి ఉంటారు.
ప్రెస్ క్లబ్ సభ్యత్వం పొందిన వారు మాత్రమే ఎన్నికలలో ఓటు వేసే హక్కును కలిగి ఉంటారు.
పాత్రికేయులు మీడియా ప్రతినిధులు
సాధారణంగా, ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు సంబంధిత రంగం గల వ్యక్తులకు మాత్రమే లభిస్తాయి. ఎన్నికల ప్రక్రియ
ప్రెస్ క్లబ్ ఎన్నికల ప్రక్రియను క్లబ్ చట్టాలు నిబంధనలు నిర్ణయిస్తాయి. ఓటింగ్ హక్కు
క్లబ్ నియమాలను అనుసరించి, ఓటు వేసే హక్కును కలిగి ఉన్న సభ్యులు ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హులుగా పరిగణించబడతారు. ఓటర్ జాబితా
ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితా ఒక ముఖ్యమైన అంశం. ఓటర్ల జాబితాలో పేరున్న సభ్యులు మాత్రమే ఓటు వేయడానికి అర్హులుగా పరిగణించబడతారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారి ఎవరు ఉంటారు అనేది క్లబ్ నియమాలు విధివిధానాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, ఇది క్లబ్ పత్రిక యూనియన్ సంఘాల పాలకవర్గం లేదా సభ్యులు ఎన్నుకున్న ఒక అధికారి అయి ఉండవచ్చు. క్లబ్ నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణకు బాధ్యత వహించే వ్యక్తి ఎన్నికల అధికారిగా ఉంటారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారి బాధ్యతలు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం, ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం, ఓటింగ్ ప్రక్రియను నిర్వహించడం, ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించడం.
ప్రెస్ క్లబ్ నిర్దిష్ట నిబంధనలను చూడటం ద్వారా ఈ అధికారి గురించి మరింత సమాచారం పొందవచ్చు. ప్రెస్ క్లబ్ పరిధిలో ఎన్ని పత్రిక సంఘాలు ఉంటాయో ఆయా సంఘాల నాయకులు ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరిస్తారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, జాయింట్ సెక్రెటరీ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో నాయకులుగా సభ్యులు ఎన్నుకుంటారు.

# పెందుర్తిలో భారీ తిరంగా ర్యాలీ










జనసేన శాసనసభ్యుడు పంచకర్ల రమేష్ బాబు.. నేతృత్వంలో నిర్వహణ

**పెందుర్తి, పెన్ పవర్ మే 23:** పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ జనసేన పార్టీ కార్యాలయం నుంచి చిన్నముషిడివాడ జంక్షన్ వరకు ఈ రోజు జరిగిన భారీ తిరంగా ర్యాలీ గ్రామీణ ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించింది. జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
భారత జాతీయ పతాకాన్ని చేతబట్టి "భారత్ మాతాకీ జై" నినాదాలతో సాగిన ర్యాలీ అనంతరం, భారత సైన్యానికి తమ ఆకృతజ్ఞతగా పెందుర్తి నియోజకవర్గం ప్రజల తరపున బిగ్ సెల్యూట్ ఇచ్చారు శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నేతలు, జనసైనికులు, కార్యకర్తలు, యువత మరియు వీరమహిళలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తోటపల్లి సుందరీకరణ పనులు చేపట్టాలి

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 23 :**
తోటపల్లి రిజర్వాయర్ వద్ద గల ఐటీడిఎ పార్క్ సుందరీకరణకు సంబందించిన పనులు చేపట్టాలని ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశు తోష్ శ్రీవాస్తవ
పేర్కొన్నారు. శుక్రవారం ఐటీడిఎ పార్క్ దగ్గర షాపుల నిర్మాణాన్ని పీఓ పరిశీలించారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని, పార్కు సుందరీకరణకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పీఓ ఆదేశించారు. పర్యాటకలను మరింతగా ఆకర్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్శనలో ఐటీడిఎ ఏఈ జి.తిరుపతిరావు మరియు పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై సమీక్ష







- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా
- డయల్ 112 కు వేగవంతమైన స్పందనతో బాధితులకు తక్షణ సహాయం అందించాలి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, మే 23:** జిల్లాలో నేర నియంత్రణ, కేసుల త్వరిత ఛేదనపై అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ నేతృత్వంలో జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, ఎన్.డి.పి.ఎస్, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులపై సమగ్రంగా చర్చించారు.
ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ –కేసుల విచారణను వేగవంతం చేసి, చార్జ్‌షీట్లు సమయానుసారంగా పూర్తి చేయాలని,నేరస్తులకు శిక్ష పడేలా పటిష్ట ఆధారాలతో కేసులు న్యాయస్థానాలకు సమర్పించాలని,అన్ని కేసుల వివరాలు సిసి టి ఎన్ ఎస్ వ్యవస్థలో నమోదు చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ మరింత బలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్న ఆయన, అనుమానాస్పద వ్యక్తులపై ఫింగర్‌ప్రింట్ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీ ఆధారంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. డయల్ 112 కు వచ్చిన కాల్స్ పై త్వరిత స్పందనతో బాధితులకు భరోసా కల్పించేలా ప్రత్యేక టీమ్‌లు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.
గంజాయి స్మగ్లింగ్ పై తీవ్ర చర్యలు తీసుకొని, నిందితుల ఆస్తులను గుర్తించి జప్తు చేయాలని సూచించారు. డ్రగ్స్‌కు బానిసలైనవారిని డి-అడిక్షన్ సెంటర్లకు పంపించేందుకు కుటుంబ సభ్యులను చైతన్యపర్చే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో యాక్ట్, మహిళా చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.
పేకాట, కోడిపందేలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని, గ్రామసందర్శనల ద్వారా నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రోత్సహించాలని కోరారు.
ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్‌లో ప్రతిభ కనబర్చిన అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ రావు, కె. జగదీశ్వర రావు తదితరులను ఎస్పీ ప్రశంసించారు.
అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ టి.వి. విజయ్ కుమార్ "మంత్ ఆఫ్ ది బెస్ట్ పెర్ఫార్మర్"గా ఎంపిక కాగా, మొత్తం 56 మంది పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.
ఈ సమీక్షలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, అనకాపల్లి డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ బి.మోహన రావు, నర్సీపట్నం డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యరావు, సీఐలు, ఎస్సైలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు నూనె పంపిణీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 23:** 6వ వార్డు లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అందించిన సబ్బులు ఆయిల్ జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డు టిడిపి అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు.తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు కెవిఆర్ గుర్నాథ్. రెడ్డి సత్యనారాయణ.సుభాని వార్డు ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ సాయికుమార్ పాల్గొని వారిచేతుల మీదగా పారిశుద్ధ్య కార్మికులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వర్క్ సూపర్వైజర్ అప్పల రెడ్డి సిఐటియు నాయకులు శేషు బాబు సూరిబాబు బుడుమూరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# హుకుంపేటఎస్సై సూర్యనారాయణ ను. మర్యాదపూర్వకంగా

పూర్వకంగా కలిసిన స్థానిక సర్పంచ్.




**హుకుంపేట పెన్ పవర్ మే 23** హుకుంపేట మండలం లో బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన.
ఎస్. ఐ.సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా స్థానిక సర్పంచ్. కలిశారు. హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ లో పలు సమస్యల కోసం సర్పంచ్ పూర్ణిమా ని ఎస్సై అడిగి తెలుసుకున్నారు.హుకుంపేట మండలనికి మంచి సేవను అందిచలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ, వైస్ సర్పంచ్ గోవిందరావు, హుకుంపేట మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి అనిల్, నాయకులు మజ్జి రామకృష్ణ పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఎన్ నగర్ లో అక్రమ నిర్మాణాలు తొలగించాలి



ప్రజా సమస్యలపై ప్రజావేదిక లో ఫిర్యాదు చేస్తున్న రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ సభ్యులు :జీ త్రిమూర్తి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 23**:విశాఖ రూరల్ చినగదిలి మండలం,23 వ వార్డు ఎస్ ఎస్ ఎల్ నగర్ లో గతంలో జరిగిన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఇల్లు కోల్పోయిన అర్హులైన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించారు, వారి లిస్టులో ఉన్నటువంటి వారు అధికారికంగా ఇల్లు నిర్మించుకొని నివసిస్తుండగా... జీవీఎంసీ వారు కేటాయించిన లిస్టు కాకుండా అనధికారంగా అక్రమ మార్గాలలో ప్రభుత్వ భూమిని కబ్జాలు చేసి రాత్రికి రాత్రే షెడ్డులు నిర్మాణాలు చేపడుతున్నారని. వాస్తవానికి రామకృష్ణ పురం లో ఇల్లు కోల్పోయిన బాధితులకు మొత్తం 228 మందికి ఇళ్ల స్థలాలు జీవీఎంసీ కేటాయించిందని ప్రస్తుతం ఎస్ఎస్ఎన్ నగర్ లో 30 నుండి 40 వరకు అక్రమ నిర్మాణాలు ఉన్నా అంతకుమించి నిర్మాణాలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్ జీవీఎంసీ ఇచ్చిన లిస్టును ఆధారంగా ఉన్న ఇళ్లకు మించి ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటినితొలగించాలని, జరుగుతున్న అనదికార నిర్మాణాలను అరికట్టి ఈ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతి శుక్రవారం నిర్వహించే అక్రమ కట్టడాలు అనధికారి నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ పలు విభాగాలపై నిర్వహించే స్వీకరించే ఫిర్యాదులు ప్రజా సమస్యల ప్రజా సమస్యల ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ సభ్యులు జీ త్రిమూర్తి. అధికారులకు ఫిర్యాదు చేశారు.

## దివీస్ యాజమాన్యం అధునాతనమైన రెండు డ్రోన్ల ను అందజేత

● పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి.




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం,మే 23.** :దివీస్ యాజమాన్యం కార్పోరేట్ సోషల్ రెస్పా న్సిబిలిటీలో భాగంగా విశాఖ నగర పోలీసు శాఖకు అధునాతనమైన రెండు డ్రోన్ల ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, చేతుల మీదుగా నగర పోలీసు శాఖకు అందజేయడం జరిగినది.సదరు అధునాతనమైన రెండు డ్రోన్లలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు:-

హెచ్చరికలు మరియు సూచనలు జారీ కోసం లౌడ్ స్పీకర్.డే విజన్ కెమెరా 10%ఇ% ఆప్టికల్ జూమ్, 112%శ% డిజిటల్ జూమ్.నైట్ విజన్ కెమెరా 10%ఇ% ఆప్టికల్ జూమ్, 112%శ% డిజిటల్ జూమ్.45 నిమిషాల కంటే ఎక్కువ ఎగిరే సమయం.స్పేర్ బ్యాటరీలు- 3.ఎగిరే పరిధి 5 కి.మీ.డి.ర్.ఐ%-% డిటెక్షన్ రికగ్నిషన్ మరియు ఐడెంటిఫికేషన్.డే %డ% నైట్ విజన్ సెన్సార్లతో రిటర్న్ టూ హోం,లైవ్ స్ట్రీమింగ్ కనెక్టివిటీ.

సెర్చ్ లైట్, సీ.పీ మాట్లాడుతూ దివీస్ యాజ మాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ సదరు డ్రోన్ లను వినియోగిస్తూ ఒక ప్రక్క క్రైమ్ ప్రివెన్షన్ మరో పక్క క్రైమ్ డిటెక్షన్ రెండూ చేయవచ్చని, వి.ఐ.పి బందోబస్తులకు నిఘా పెట్టుటకు వినియోగించవచ్చనీ, నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగు తున్న డ్రోన్ నిఘాతో పూర్తిగా అరికట్టుటకు వినియోగించవచ్చని , డ్రోన్ యొక్క సైరన్ వినియోగిస్తూ వారిని హెచ్చరించవచ్చని, ఇది నగర పోలీసు శాఖకు గొప్ప ఆస్తి అవుతుందని, రాన్నున రోజులలో మరిన్ని డ్రోన్లు నగర పోలీసు శాఖ వినియోగించేలా చర్యలు తీసుకుంటామని, మా లక్ష్యం వైజాగ్ లో ప్రతీ అడుగు, అయితే పోలీసు ఉండాలి లేదా డ్రోన్ ఉండాలనీ,ఆ విధ ముగా ప్రతి ప్రాంతం నిఘాలో ఉండి అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డ కట్ట వేయడమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధి కారులతో పాటుగా వై.ఎస్ కోటేశ్వరరావు,జి. యం ,దివీస్ , ఎం.ఎన్ వరపోల రెడ్డి, లైసన్ కన్సల్టెంట్,దివీస్, డి.సురేష్ కుమార్, మేనేజర్ (సి.ఎస్.ఆర్)దివీస్ పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ చోరీకి యత్నం.. నిలిచిన తాగునీటి సరఫరా



**దుంబ్రిగూడ, పెన్ పవర్,మే23:-** మండలంలోని కించుమండలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ చోరీకి యత్నించారు. రక్షిత నీటి సరఫరాకు ఉపయోగకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రిలను చోరీ చేసేందుకు అర్ధరాత్రి యత్నించి కిందకు దించారు. స్థానికులు మేలుకోవడంతో దుండగులు పరుగులు పెట్టి విడిచి వెళ్లిపోయారు. రక్షిత తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. మరమ్మతులకు స్థానిక సర్పంచి చెల్లమ్మ విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. కరోనా సమయంలో అదునుగా చేసుకున్న దుండగులు జైపూర్ కూడలి, సాగర, కితలంగి పంచాయతీ పరిధి గ్రామంలో చొరబడి ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రిలను చోరీ చేశారు. నాలుగేళ్ల తర్వాత దుండగులు చొరబడడంతో గిరిజనులు భయందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చోరీలు చేసే దుండగులపై నిఘా పెట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి



**దుంబ్రిగూడ, పెన్ పవర్ మే 23:** మండలంలోని కంద్రుం పంచాయతీ జాకరవలస గ్రామంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు చేపడుతున్న పోరుపు కొండలరావు అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందారని బాధిత కుటుంబీకులు తెలిపారు. మృతదేహాన్ని బాధిత ఉపాధ్యాయుడి స్వగ్రామం ఒనభంగిలో అంత్యక్రియలకు తరలించారు. ఉపాధ్యాయుడి మృతి విషయాన్ని తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, యూటీఎఫ్, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు చేరుకుని బాధిత కుటుంబానికి పరామర్శించారు. బాధిత ఉపాధ్యాయుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కొయ్యూరు, పెన్ పవర్ మే 23:**కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎం.మాకవరం గ్రామానికి చెందిన కొర్రు ప్రకాశ్వరరావు చింతలపూడి శుభకార్యానికి వెళ్లి, తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రకాశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిషోర్ వర్మ శుక్రవారం తెలిపారు.

# నాతవరం లో ఘనంగా "జాప్" యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం....







- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పాత్రికేయులు...
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ....
- జర్నలిస్టుల సంక్షేమమే జాప్ యూనియన్ ప్రధాన లక్ష్యం....
- జాప్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.యుగంధర్ రెడ్డి....
- ప్రజల అవసరాలను తెలియజేయడం.....
- మండల తాసిల్దార్ ఏ.వేణుగోపాల్.....

**నాతవరం, వాయిస్ టుడే (మే 23)** మండల కేంద్రమైన నాతవరం లో జాప్ యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఇటీవల మాకవరపాలెం మండలం మాకవరపాలెం గ్రామానికి చెందిన జాప్ యూనియన్ సభ్యులు రుత్తల సర్వం మృతికి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులు జర్నలిస్టులేనని,సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జాప్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.యుగంధర్ రెడ్డి జర్నలిస్టుల సంక్షేమం, యూనియన్ బలోపేతంపై వివరించారు.స్థానిక తహసిల్దార్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజల సమస్యలు,అవసరాలను ప్రభుత్వానికి తెలియజేసి సామాజిక మార్పులకు దోహదపడాలని ఆయన అన్నారు.ప్రజలకు వార్తలు, సమాచారం అందించడం ద్వారా సమాజం గురించి అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు.అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాకవరపాలెం విశాలాంధ్ర విలేఖరి కుమార్తెకు 60 వేల రూపాయలు యూనియన్ నాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర,పారిశ్రామికవేత్త, టిడిపి యువ నాయకులు వెలగా వెంకట కృష్ణారావు,తాండవ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ మేడపు రెడ్డి జోగు బాబు, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు,జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా సెక్రెటరీ పందాడ హరినాథ్, అల్లాడి సురేష్, గొలుగొండ జనసేన పార్టీ మండల అధ్యక్షులు గండెం దొరబాబు,నర్సీపట్నం జాప్ యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి టి వి ఎస్ ఆర్ కే రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలమంచిలి వేణు,గౌరవ అధ్యక్షులు జక్కు నాయుడు,జాప్ యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ పోలుపర్తి శ్రీనివాసరావు,జాప్ యూనియన్ నర్సీపట్నం మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులుగా రామ్మోహన్ మురళి,బొడ్డు శివ, అధిక సంఖ్యలో జాప్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




## యోగాంధ్ర కార్యక్రమం పై ఎంపీడీవో ఆధ్వర్యంలో సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 23:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించటానికి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో యోగ మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యోగ కార్యక్రమాలు నిర్వహించటానికి మండల స్థాయి మరియు గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మండల స్థాయి కమిటీకి ఎంపీడీవో చైర్మన్ గా ఉంటారని ఈ కమిటీలో ఎమ్మార్వో, మెడికల్ ఆఫీసర్,ఏపీఎం,ఏపీవో, ఎస్సై ఉంటారని, అలాగే గ్రామస్థాయి కమిటీలో పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, ప్రధాన ఉపాధ్యాయులు, ఏఎన్ఎం తదితరులు ఉంటారని తెలిపారు. మండలంలో ఉన్నటువంటి పీడీలు,పిఇటిలు యోగా కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధి నుంచి ఏడుగురు యోగ శిక్షకులను గుర్తించి ఒక్కొక్క ట్రైనర్ నుండి 50 మందిని రిజిస్ట్రేషన్ చేయాలని వివరించారు. వీరికి ఈ నెల రోజుల కార్యక్రమాలలో కాంపిటీషన్ పెట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అప్పలసూరి, ఎంఈఓ లు తగ్గి సత్యనారాయణ, రామన్న, ఏపీఎం సూర్యారావు, జీకే వీధి వైద్యాధికారి, తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీలు, పిడిలు,పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం జన్ మన్ గృహాలు వెంటనే ప్రారంభించాలి..

ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 23 :** పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని పీఎం జన్ మన్ కింద ప్రారంభించని గృహ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. కురుపాం మండలం నేరేడువలస మరియు తోటగురువ పంచాయతీల్లో నిర్మిస్తున్న పీఎం జన్ మన్ గృహాలను పీఓ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంకా ప్రారంభం కాని ఇళ్లను వెంటనే ప్రారంభించాలని అన్నారు.

అలానే నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే విధంగా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని సంబంధిత హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. లబ్ధిదారులందరికీ ప్రభుత్వం నుంచి అందవలసిన నిధులు అందేలా చూస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలలో జాప్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత హౌసింగ్ సిబ్బందికి ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమామహేశ్వరి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే పడవ ఉండాల్సిందే...!

ఎద్దేవా చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం / పార్వతీపురం :పెన్ పవర్, మే -23,** పార్వతీపురంలోని ప్రభుత్వ కార్యాలయాలు సముదాయం (గర్ల్ ఆర్.సి.యం పాఠశాల) కు రాకపోకలు సాగించాలంటే పడవ ఉండాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. శుక్రవారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మండలం జిల్లా ఓ బి సి చైర్మన్ వంగల దాలి నాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరి శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇన్చార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయ సముదాయాన్ని పరిశీలించారు. కార్యాలయానికి రాకపోకలు సాగించే రహదారులు పెద్దపెద్ద గోతులు ఏర్పడి వాటి నిండా వర్షపు నీరు నిల్వ ఉండి బురదగా మారడంతో అధికారులు సిబ్బంది కార్యాలయాలకు వచ్చిన ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా ఏర్పాటు చేశక ఆయా కార్యాలయాలకు అవసరమైన వసరులు సమకూర్చటంలో అటు వైసీపీ ఇటు టిడిపి రెండు విఫలమయ్యాయని ఆరోపించారు. కొన్ని కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు లేవన్నారు. కొన్ని కార్యాలయాల్లో సిబ్బంది పూర్తిస్థాయిలో లేరన్నారు. సుమారు 20 కార్యాలయాలు ఉండే ప్రభుత్వ కార్యాలయాల సముదాయానికి రాకపోకలు సాగించేందుకు రహదారి సదుపాయం లేకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పాలకులు స్పందించి రహదారిలో గోతులు పూడ్చాలని కోరారు.

## చైన్ స్నాచర్ నార్తు రాజేష్ అరెస్టు చేసిన పోలీసులు





**గాజువాక :పెన్ పవర్ : మే 23** నడి రోడ్డు మీద జరిగిన స్నాచింగ్ ఫిర్యాదు పై దువాడ పోలీసులు క్రైమ్ నెంబర్ 164 /2025 అండర్ సెక్షన్ 304 (2 )బి ఎన్ ఎస్ గా కేసు నమోదు స్నాచర్ నార్తు రాజేష్ ను అరెస్టు చేసారు. దువ్వడ దువ్వాడ క్రైమ్ పోలీస్ లు తెలిపిన క్రైమ్ వివరాలు

సైమన్ నగర్ లో నివసించే మహిళ కు జరిగిన చైన్ స్నాచింగ్ పోలీస్ లకు ఫిర్యాదు చేశారని, 2025 సంవత్సరం 21 తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో, గ్లోరియా ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర తన బంగారు గొలుసును చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తి, మోటార్ సైకిల్ పై దాడి చేసి, హఠాత్తుగా పరారయ్యాడని . బాధిత మహిళ వెంటనే 112 నంబరుకు కాల్ చేసి సమాచారం ఇచ్చారని ,
దువ్వాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ వారు, కేసు నమోదు చేసి, సిటీ పోలీస్ కమిషనర్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్ ఆదేశాల మేరకు, ఏసిపి క్రైమ్స్ జోన్-2, డి. లక్ష్మణ్ రావు మరియు క్రైమ్ ఇన్స్పెక్టర్ . శ్రీనివాస రావు నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని . బృందం సీసీ కెమెరాలు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేపట్టి, నేరస్తుడి గురించి పూర్తి సమాచారం సేకరించి, 2025 సంవత్సరం న మంగలపాలెం జంక్షన్ వద్ద నార్తు రాజేష్ ను అరెస్టు చేశారు.

నార్తు రాజేష్ తండ్రి పేరు: తులసిరావు, వయస్సు: 25 సంవత్సరాలని , యాదవ కులానికి చెందినవాడని,సప్పానీది ,భైరిపురం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా చెందిన వాడని తెలిపారు .

03 తులాలు బంగారు గొలుసు,3/4 తులాల బంగారు గొలుసు,హొండా షైన్ మోటార్ సైకిల్ ఏ పి 31 బి ఎక్స్ 6779 పోలీస్ లు రికవరీ చేశామని ,చైన్ స్నాచర్ నార్తు రాజేష్ పై గతంలో 2 స్నాచింగ్ కేసులు ఇచ్ఛాపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో, 7 క్రిమినల్ కేసులు కవిటి పోలీస్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.
పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నదేమిటంటే,ఒంటరిగా రోడ్డు మీద నడిచే మహిళలు తమ బంగారు గొలుసులు లేదా ఇతర ఆభరణాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని, బయటకి వెళ్ళేటప్పుడు గాజుల గొలుసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తద్వారా స్నాచింగ్ సంఘటనలను నివారించవచ్చు. అని విశాఖ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ





**గాజువాక :పెన్ పవర్,మే23:**జివియంసి 66 వార్డులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో, జీవీఎంసీ, సచివాలయం వెల్ఫేర్ల ఆధ్వర్యంలో శానిటేషన్,సిబ్బందికి నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది,

గాజువాక నియోజవర్గం, 66 వార్డులో కణితి రోడ్డు, లో పాత మున్సిపల్ ఆఫీస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ జరిగింది, ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారుల్లో ఏ ఎం హెచ్ వో కిరణ్ కుమార్ , మాజీ కార్పొరేటర్ రఫీ, వార్డ్ అధ్యక్షుడు వాసు, క్లస్టర్ ఇంచార్జ్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెంటకోట పవన్ కుమార్, మహిళా నాయకురాలు ఆశ, వార్డు ట్రెజరర్, లక్ష్మణ్, మైనార్టీ నాయకుడు భాషా, జీవీఎంసీ శానిటేషన్ అధికారులు, సచివాలయం వెల్ఫేర్ సచివాలయం సిబ్బంది పాల్గొని వారి చేతులు మీదుగా పారిశుద్ధ్య కార్మికుల కు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , గాజువాక ముద్దుబిడ్డ పల్లా శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు .

# కలెక్టర్ ఆదేశాలు లెక్కచేయని ప్రభుత్వ అధికారులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 23** విశాఖ అడవివరం దారపాలెం లో 15/12 సర్వే నెంబరు సుమారు 3.7 సెంట్లు ప్రభుత్వ భూమిని రికార్డులు టెంపర్ చేసి లేఅవుట్ బిట్లుగా విభజించి అధికారులతో కలిసి అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు చేపట్టాలని, సర్వేనెంబర్ 15 3 ఎకరాల 7 సెంట్లు భూమిని ప్రభుత్వ స్వాధీన పరుచుకుని 22 ఎ లో చేర్చాలనీ నెల రోజుల క్రితం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్ పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది.కలెక్టర్ గారు స్పందించి ఫిర్యాదును ఆర్డీవో భీమునిపట్నం మరియు చిన్న గదిలి తాసిల్దార్ కార్యాలయం కు బదిలీ చేయడం జరిగింది. అయినా అక్రమ నిర్మాణదారులు పనులు నిలుపుదల చేయలేదంటూ
మరలా ఫిర్యాదును 15 మే లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్ కి మరొక విన్నపం ఇవ్వడం జరిగిందనీ. ఆ ఫిర్యాదుకు స్పందించి కలెక్టర్ గారు దానిని భీమునిపట్నం ఆర్డిఓ ఆఫీస్ కు మరియు సిసిపి విశాఖపట్నం వారికి బదిలీ చేస్తూ ఈ ఫిర్యాదు పై తగు విచారణ జరిపి అక్కడ జరుగుతున్న నిర్మాణాలను ఆపివేయవలసిందిగా ఆదేశాలు జారీ చేస్తూ 15/12 సర్వే నంబర్ లోభూమిని ప్రభుత్వ నిషేధిత జాబితా అయినటువంటి సెక్షన్ 22 ఏ లో చేర్చడం జరిగింది.
అయినా గాని అక్రమార్కులు ఆగకుండా కట్టడాలు కొనసాగిస్తున్నారు.కలెక్టర్ ఫిర్యాదు పై స్పందించి, ఫిర్యాదుకు సంబంధించి బౌండరీ ఫిక్స్ చేసి కట్టడాలు ఆపవలసిందిగా అధికారులకు ఆదేశించారు. అయితే అక్రమార్కులు అధికారులను మోసం చేసినట్టే జీవీఎంసీ వారిని కూడా మోసం చేసి ఆ దొంగ దస్తావేజుల ద్వారా టౌన్ ప్లానింగ్ లో ప్లాన్ పొంది ఉన్నారు. రికార్డులు పరిశీలించి ప్రభుత్వ భూమిలో గతంలో ఇచ్చిన ప్లాన్లను రద్దు పరిచి ప్రభుత్వ ఆస్తులను కాపాడతారని, ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖపరమైన మరియు చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం జీవీఎంసీ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసిన విశాఖ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దదిమి కోటేశ్వరరావు.

## ప్రజల సహకారం తోనే సారా రహిత గ్రామాలు సాధ్యం...



ఎక్సైజ్ సి. ఐ. శ్రీనివాసరావు..



**కురుపాం / గుమ్మ లక్ష్మీపురం, పెన్ పవర్, మే-23,** ప్రజల సహకారం తోనే సారా రహిత గ్రామాలు సాధ్యమవుతుందని ఎక్సైజ్ వి. ఐ. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మి పురం మండలంలో పరిధిలోని రేగడి, టిక్కాబాయి, పులిగూడ అనే సి కేటగిరి లో ఉన్న 3 గ్రామాలనీ నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా సారా రహిత గ్రీన్ గ్రామాలు గా ప్రకటించడం జరిగింది. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా రేగడి , టిక్కబాయి, పులిగూడ గ్రామాల ను సారా అమ్ముతున్న “సి” కేటగిరి గ్రామలు గా గుర్తించడం జరిగింది. తరువాత గత మూడు నెలల కాలం నుంచి ఈ గ్రామంలో అవగాహన సదస్సులు ప్రతిరోజు నిర్వహించడం, దాడులుచేయడం, తనిఖీలు నిర్వహించడం జరిగింది.గ్రామంలో ఉన్న పాత సారా ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడం వలన మూడు నెలల కాలంలో సదరు రేగడి , పులిగూడ గ్రామంలో నాటు సారా తయారు చేసినట్టుగానీ, అమ్మినట్టుగాని ఒక్క ఫిర్యాదు రాలేదు మరియు ఒక్క కేసు కూడా నమోదు కాలేదు . టిక్కా బాయి గ్రామంలో ఒక కేసు నమోదు చేయడం జరిగింది.కాబట్టి ఈ 3 గ్రామాలను నాటు సారాలేని గ్రీన్ గ్రామలుగా డిక్లేర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస్ రావు, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సింహాద్రి , దత్తత తీసుకున్న అధికారులు,గ్రామ సర్పంచ్లు, సబ్ ఇన్స్పెక్టర్ జె.రాజ శేఖర్,పంచాయతీ సెక్రెటరీలు , విఆర్ ఓ , యూత్ లీడర్లు, గ్రామంలో పెద్దలు, యువకులు, స్వయం సహాయక గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధుల పేరు చెప్పి అక్రమ నిర్మాణం








### జగన్నాథ ఉత్కల్ ట్రస్ట్ గుడి నిర్మాణానికి అనుమతులు లేవుబీ జీవీఎంసీ జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారి బాలరాజు

### ప్రభుత్వ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఉన్న అధికారులు

### కన్యకా పరమేశ్వరి ఆలయానికి స్థలం కేటాయించండి: ఆరిలోవ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు డిమాండ్

విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డు ఆఖరి బస్ స్టాప్ వద్ద జగన్నాథ ఉత్కల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణా పనులు కార్పొరేటర్ భర్త నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. గత సంవత్సరం ఇదే సమయంలో నిర్మాణ పనులు జరిగే ప్రాంతంలో జగన్నాథ స్వామి మరియు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రతిష్ట చేయడం అనంతరం జీవీఎంసీ అధికారులు వాటిని తొలగించడం జరిగింది. అదే సమయంలో సమీపంలో ఉన్న ముస్లిమ్స్ రంజాన్ సందర్భంగా ప్రార్థన చేసుకుంటున్న ప్రాంతాన్ని జీవీఎంసీ స్పెషల్ స్క్వాడ్ ఆ ప్రాంతాన్ని స్వాధీన పరుచుకొని అక్కడ ఉన్న జెండా స్తంభాన్ని తొలగించడం జరిగింది. స్వల్ప ఉద్రిక్తల మధ్య జరిగిన తొలగింపు అధికారులు సమన్వయ పరచడంతో నిర్మాణ పనులను ఆపి తాత్కాల్కంగా ఏర్పాటు చేసిన ఆలయ నమూనాలను అక్కడనుండి తరలించారు. ఇది ఇలా ఉండగా నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న స్థలములో జగన్నాథ ఉత్కల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణ రెండు రోజులుగా పనులను చేపట్టింది. దీనిపై ట్రస్ట్ ప్రతినిధిని వివరణ అడగగా ప్రజా ప్రతినిధులు అనుమతులు ఇచ్చారని ప్లానింగ్ అధికారులతో మాట్లాడమని టౌన్ ప్లానింగ్ అధికారి అనుమతితోనే ఆలయం నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారి బాలరాజును వివరణ కోరగా ఆరిలోవలు జరుగుతున్న ప్రతి నిర్మాణాలకు తనును బాధ్యుడి చేస్తున్నారని ప్రజాప్రతినిధులు అధికారులు వారు వాడుకుంటున్నారని వాటిని తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలియజేశారు.
ఇది ఇలా ఉండగా జగన్నాథ స్వామి ఆలయ నిర్మాణం అనుమతులు ఇవ్వడం కన్యకాపరమేశ్వరాలయమునకు కూడా స్థలం మంజూరు చేయాలని దేవాలయం పనులకు అనుమతులు ఇవ్వాలని ఒకరి ఒకరికి అనుమతులు ఇచి మాకు అనుమతులు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆరిలోవ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూములలోఆలయ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు స్పందించడం లేదని ప్రభుత్వ స్థలాలను ప్రజల అవసరాల కోసం ఉపయోగించాలని, ప్రభుత్వం విలువైన భూములను కాపాడుకోవడంలో ప్రభుత్వ విపలమవుతుందని, ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికారులు పట్టించుకోవడంలేదని దీనిపై అధికారులు వివరణ కోరగా తమ సొంత నిధులను క%శ్రీ% వినియోగించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని అధికారులు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణదారులపై చర్యలు చేపట్టి ప్రభుత్వ భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కూడా బోర్డు ఏర్పాటు చేసి స్వాధీన పరుచుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

**అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం (ఎన్ఎస్ యుఐ) జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 23.**ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రాన్ని అందజేశామని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం (ఎన్ ఎస్ యు ఐ) జిల్లా అధ్యక్షుడు వెంగడ జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలంలో గల సుజనకోట గ్రామ పంచాయతీ, సుజన కోట కాలనీలో నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ పాడేరు మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. పాత సుజనకోట గ్రామంలో 1983 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 54 పేద కుటుంబాలకు గృహ నిర్మాణానికి లక్ష్యంగా సర్వేనెం 43.2%దీ% విస్తీర్ణం ఎకరం 1.63 సెంట్ల భూమిని సేకరించిందనీ కానీ సదరు స్థలంలో నేటి వరకు కొంతమంది అర్హతలు కలిగిన వారు జియో ట్యాగ్ చేసుకొని ఉండగా 20 కుటుంబాలు సుమారుగా 0.60 సెంట్లు భూమి మాత్రమే వినియోగించుకొని ఉన్నారన్నారు. దీని లెక్కల ప్రకారం ఇంకా ఎకరం 1.03 సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమి మిగిలి ఉన్నదని చాలామందికి సదరు భూమికిపై అనేకపోహాలు ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయని, ఈ విషయమై పలు దఫాలు సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలియజేసినప్పటికీ తుతు మంత్రంగా రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేస్తూ వెళ్లిపోయారు తప్ప సమస్య మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సదరు భూమిని సర్వే జరిపించి ప్రభుత్వ ఆధీనంలో తీసుకొని ప్రభుత్వ కార్యాలయాలు అలాగే ఇళ్ల స్థలాలు లేని పేద కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని కోరమని ఆయన తెలిపారు.

# ఘనంగా వైసిపి నేత రేగం చాణిక్య జన్మదిన వేడుక

**వైసిపి జిల్లా జెఎసిఎస్ కో ఆర్డినేటర్ అరబీరు జగబంధు.**

**వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 23.**రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగనన్న సైనికుడు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సమన్వయం చేసి పార్టీకి కృషి చేసే యువ నాయకుడు అరకు నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కుమారుడు, వైసీపీ యువనేత రేగం చాణిక్య జన్మదిన వేడుకలు మండలంలో గల పార్టీ క్యాంపు కార్యాలయంలో అల్లూరి జిల్లా జేసిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ జగబంధు, మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అరకు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషిచేసి పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి అరకు నియోజకవర్గంలో గొప్ప మెజార్టీ విజయానికి కారకులైన రేగం చాణిక్యకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సర్పంచ్ దొర నీలకంఠం, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ సెంట్రల్ జైలుకు చేరుకున్న విజయనగరం పోలీసులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 23:**సెంట్రల్ జైల్లో ఉన్న ఉగ్రదాడులకు ప్లాన్ చేసిన సిరాజ్, సమీర్లను విజయనగరం తీసుకెళ్లడానికి సెంట్రల్ జైలుకు చేరుకున్న పోలీసులు. సిరాజ్ సమీర్ లను ఏడు రోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చిన విజయనగరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్. నిన్న రాత్రి 10:30 నిమిషాలకు విజయనగరం పోలీసులకు సిరాజ్,సమీర్ల పోలీస్ కస్టడీ అనుమతులు పేపర్స్ అందడంతో ఉదయాన్నే సెంట్రల్ జైలుకు చేరుకున్న విజయనగరం పోలీసులు రెండు వాహనాల్లో విశాఖ సెంట్రల్ జైలుకు వచ్చిన విజయనగరం పోలీసులు సిరాజ్ సమీర్లను సెంట్రల్ జైలు నుండి పోలీసులు కస్టడీకి తీసుకున్న వెళ్లిన విచారణ చేపట్టిన ఎన్ఐఏ

## నవధాన్యాల సాగు వలన అధిక దిగుబడి.



**గుమ్మలక్ష్మీపురం.మే 23 పెన్ పవర్.**

పి.ఆమిటి గ్రామంలో శుక్రవారం నాడు 18 రకాల పి.ఎం.డి.ఎస్.విత్తనాలు ఆర్.వై.ఎస్ సంస్థ.క్లస్టర్ ఎల్ వన్. పువ్వల ప్రసాదు. మరియు వి.ఏ.ఏ.అలాగే సర్పంచ్.దమయాంతి ఆధ్వర్యంలో తయారు చేసి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా.పి. ప్రసాదు మాట్లాడుతు.పీ.ఎం.డి.ఎస్ వితనాలు భూమికి జీవం లాంటివి. ఎందుకంటే. ఈ అన్నిరకాల వితనాలు ఇపుడు పొలం లో జెల్లుకొంటె అవి మొలకెతిన్న తరువాత వాటిని నాగలితో దునుకోవడం వలన భూమి శారవంతం అవుతుంది.అలాగే వానపాము చేరి భూమిని గుల్ల చేస్తుంది దానివలన మొక్కఎదుగుదల మరియు పంట మంచి దిగుబడిని ఇస్తు. నాణ్యత పెరుగుతుంని. కావున ఈ విత్తనాలు.రైతులు తమపొలాలోతప్పనిసరిగా వేసుకోవాలని ప్రసాదు రైతులకు విరించారు. అలాగే ఈ సందర్బంగా సర్పంచ్.దమయంతి మాట్లాడుతూ ప్రకృతి వ్యావసాయం అనేది దేవుడు ఇచ్చిన వరం. మనం దానిని ఎప్పటికి మరువకూడదు.పీఎండీఎస్ విత్తనాలు వేయడంవలన పొలానికి మంచి బాలని ఇచ్చి రైతులు ఆశించే విధంగా పంటదిగుబడి వస్తుందని ఆమె అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయసిబ్బంది. మరియు రైతులు పాలుగోన్నారుద

## బాలికలు అభివృద్ధి చెందేలా కిశోరి వికాసం



**సీతానగరం, పెన్ పవర్, మే23:**బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని సీతానగరం మండలంలోని ముగ్గళ్ళ అంగన్వాడీ టూలో సూపర్వైజర్ పీ. వరలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని,ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాపౌట్స్ తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ మరియమ్మ. పోషణ సాహితి మంజు. డ్వాక్రా వివో ఏ రూప, అంగన్వాడీ హెల్పర్స్ చిన్నారి, సూరబిబి ధనలక్ష్మి, దేవి, తదితరులు పాల్గొన్నారు ,

## జిల్లాలోని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ లు నిబంధనలకు అనుగుణంగా నడపాలి

**– ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారిణి లావణ్య**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ మే 23:**తూర్పు గోదావరి జిల్లా లోని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ లు నిబంధనలకు అనుగుణంగా పనిచేసే విధంగా చూడడానికి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో నైట్ పెట్రోలింగ్ నిర్వాహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని ఎక్సైజ్ స్టేషన్ లలో ఇన్స్పెక్టర్, సిబ్బంది వారి పరిధిలో ఉన్న షాపులు, బార్లు అన్ని నిబంధనలు పాటించే విధంగా రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహిస్తారని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సీహెచ్.లావణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇందులో భాగంగా సమయపాలన, విడి విక్రయాలు, ఎమ్మార్పీకి మించి అమ్మకాలు లేకుండా చూడటం, అనధికార సిట్టింగ్లను నివారించడం, షాపు పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచడం, షాపు నందు రికార్డులు సమర్ధవంతంగా నిర్వహించడం, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించటం వంటి ప్రధానమైన నిబంధనలు ఖచ్చితంగా అమలు అయ్యేందుకు చర్యలు, పర్యావరణ చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. ఇందుకుగాను ప్రతి కానిస్టేబుల్ కు మూడు లేదా నాలుగు షాపుల బాధ్యతను అప్పగించడం అయినదని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్, ఇన్స్పెక్టర్స్, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారని తెలియ చేశారు. మరింత పకడ్బందీగా నిర్వహించేందుకుగాను ఎక్సైజ్ "ఐ" అనే మొబైల్ అప్లికేషన్ కూడా త్వరలో ఎక్సైజ్ శాఖ తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ద్వారా మద్యం షాపు, బార్లలో జరిగే అన్ని కార్యకలాపాలను నేరుగా పర్యవేక్షణ చెయ్యడం, ఈ నైట్ పెట్రోలింగ్ కార్యక్రమాన్ని ఉన్నతాధికారులైె నటువంటి ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్లు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎక్సైజ్ నేరాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే మా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి కాల్ చేసి తెలియజేయవచ్చు అని విజ్ఞప్తి చేశారు. మద్యం షాపు లలో ఎటువంటి లైసెన్స్ నిబంధనలు ఉల్లంఘించినా, అటువంటి వారిపై చర్యలు తప్పవు అని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హెచ్చరించారు.

## జగ్గంపేటలో అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన



**జగ్గంపేట, పెన్ పవర్, మే 23:** స్థానిక గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ప్రభుత్వం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ రూ.61 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదల కడుపు నింపిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసివేసింది. ఈ పథకం నిలుపుదల ద్వారా వేలాదిమంది నిరుపేదలు, కార్మికులు, కర్షకుల కడుపుకొట్టింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఏజెన్సీ ముఖద్వారం జగ్గంపేటలో కూడలి ప్రాంతంలో నిత్యం ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారని వైద్యం కోసం, వారపు సంతల కోసం వస్తూ చేతిలో డబ్బులు లేకపోవడం, ఇంటి వద్ద క్యారేజీ సమకూర్చలేని పరిస్థితుల్లో ఉన్నవారికి గతంలో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ద్వారా అతి స్వల్ప ధరకే ఆహారం ఈ అన్న క్యాంటీన్ ఉపయోగపడుతుందని ఉద్దేశంతో నూతన క్యాంటీన్ భవనాన్ని నిర్మించడానికి ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్షయపాత్ర ఆధ్వర్యంలో సరఫరా చేసిన ఆహారాన్ని రూ.5కే ఉదయం అల్పాహారం, రూ.5కే మధ్యాహ్నం లంచ్, రాత్రిపూట రూ.5కే డిన్నర్ ద్వారా పేదలకు ఆహా రం అందిస్తుందని నవీన్ అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఉచిత అన్న కాంటీన్ నిర్వహిస్తున్నామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పురం శెట్టి శివాజీ, పబ్లిక్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ డి ఈ ఈ గంగరాజు, ఏ ఈ సురేంద్ర, బచ్చుల సుధీర్, దాపర్తి సీతారామయ్య, ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, బద్ది సురేష్, మారిశెట్టి రాధా, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు, కోడూరి రమేష్, ఎండి కాజా, పంచాయతీరాజ్ డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఊబలంక,కట్టుంగ గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం ఎమ్మెల్యే సత్యానందరావు.



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 23:**రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో గోదావరి డెల్టా కాలువపై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు .గన్నవరం కెనాల్ పై కట్టుంగ వద్ద 10 లక్షల రూపాయలతో పునర్మించనున్న అంకంపాలెం డీపీ ఇన్లెట్ కు శంకుస్థాపన చేశారు.ఉబలంక గ్రామం వద్ద డెల్టా కెనాల్ వద్ద పునర్మించనున్న కల్వర్ట్ నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యానందరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డెల్టా వైస్ చైర్మన్ కరుటూరు నరసింహారావు, తెలుగుదేశం నాయకులు నాథ, హరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ ను కలిసిన జనసేన ఇన్చార్జ

**జగ్గంపేట, పెన్ పవర్, మే 23:** కాకినాడ జిల్లా బిందుమాధవ్ ను శుక్రవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకు రమేష్ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై ఎస్పీతో చర్చించారు.



## చింతపల్లి మండలంలో బీసీ మహిళలకు కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం

- తెదేపా జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి






**చింతపల్లి పెన్ పవర్ మే 23:** మహిళల ఆర్థిక, సామజిక జిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా ఇన్చార్జి, పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని సచివాలయంలో ఎంపీడీవో యూ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వాలంబనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనీ, మహిళల కోసం పలు పథకాలు, శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రత్యేకించి గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ శిక్షణ శిబిరం కూడా ఆ దిశగా ఒక మంచి ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో ప్రతీరోజు 25 మంది చొప్పున రెండు బ్యాచిలుగా విభజించి, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఒక బ్యాచ్, మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు మరో బ్యాచ్కు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియ పుష్పలత, ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీటీసీ జయలక్ష్మి, తెదేపా నాయకుడు పెద్దిరెడ్ల బేతాళుడు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపికి దూరంగా టాలీవుడ్

ఏలూరు, మే 23, పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, రెండు సార్లు విభజిత ఏపీలోనూ ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించారు. చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చి దాదాపు యాభై ఏళ్లు అవుతున్నప్పటికీ ఆయన కు తొలి నుంచిటాలీవుడ్ తో మంచి సంబంధాలున్నాయి. అసలు ఆ మాటకొస్తే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు టాలీవుడ్ లో అగ్రస్థానంలో కొన్ని దశాబ్దాల పాటు వెలిగి చివరకు పార్టీ ని పెట్టి రాజకీయాల్లోకి వచ్చారు. దీంతో తెలుగుదేశం పార్టీకి, టాలీవుడ్ కు మధ్య సంబంధాలు దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రారంభమైన ఈ సంప్రదాయాన్ని చంద్రబాబు కూడా కొనసాగించారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా టాలీవుడ్ కు చెందిన వారిలో ఎవరో ఒకరు రాజ్యసభ లేదా పార్లమెంటు సభ్యులుగానో ఉండేవారు. ఎన్నికల ప్రచారంలోనూ టాలీవుడ్ నుంచి ఆయనకు సహకారం అందేది. చంద్రబాబు అంటే టాలీవుడ్ కు ప్రత్యేక అభిమానం ఉంది. అదే ఆయనను టాలీవుడ్ కు దగ్గర చేసింది. ఎన్నికల ప్రచారంలో దశాబ్దాల క్రితం సినిమాల్లో యాడ్స్ తో పాటు పాటలు వంటివి కూడా టాలీవుడ్ నుంచి వచ్చేవి. దర్శకులు, నిర్మాతలు, నటులు ఇలా 24 ఫ్రేమ్స్ నుంచి ఆయనకు వెన్నంటే ఉండేవారు. అలాగే ఆయన ఎప్పుడు అధికారంలోకి వచ్చినా టాలీవుడ్ నుంచి వచ్చి అందరూ కలిసేవారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కలసి అభినందనలుచెప్పి వెళ్లేవారు.. అంతేకాదు చంద్రబాబు కూడా వివిధ నామినేటెడ్ పోస్టుల్లో టాలీవుడ్ కుచెందిన వారిని నియమించేవారు. 2014 లో అధికారంలోకి వచ్చినప్పుడు కూడా ఎస్వీబీసీ ఛానల్ కు ఛైర్మన్ గా దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావును నియమించేవారు. నాడు మురళీ మోహన్ ఎంపీగా ఉండటంతో ఆయన అంతా తానే అయి టాలీవుడ్ ను చంద్రబాబు చెంతకు చేర్చేవారు. అలాగే రాజేంద్ర ప్రసాద్ వంటి నటులు కూడా వచ్చి చంద్రబాబును కలసి తమ సమస్యలను విన్నవించుకునే వారు. అలాంటిది కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం టాలీవుడ్ నుంచి చంద్రబాబు వద్దకు వచ్చిన వారు తక్కువేననిచెప్పాలి. హైదరాబాద్ కు వచ్చినప్పుడు కలవడమే తప్ప ప్రత్యేకంగా అమరావతికి వచ్చి కలిసిన వారు ఎవరూ లేరు. దీనికి ప్రధాన కారణం జనసేన అధినేత పవన్ కల్యాణ్. టాలీవుడ్ ను శాసిస్తున్న మెగా కుటుంబానికి చెందిన పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉండటం, సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేన ఎమ్మెల్యే కందుల దుర్గేశ్ కూడా ఉండటంతో చంద్రబాబు ఇక తనంతట తానే టాలీవుడ్ కు దూరమయినట్లు అంటున్నారు. పవన్ కల్యాణ్ అంటేనే టాలీవుడ్ కు చెందిన వారు కలుస్తారు.

ఆయనకు సినీరంగంలో ఉన్న పరిచయాలతో ఆ పరిశ్రమలో ఉన్న సమస్యలు కూడా తెలుసు. అందుకే ఆ విషయాల్లో తాను జోక్యం చేసుకోవడం అనవసరమని భావించి చంద్రబాబు టాలీవుడ్ కు దూరంగా ఉంటున్నారని తెలిసింది. ఏ నిర్ణయం తీసుకున్నా పవన్ కల్యాణ్ హర్ట్ అవుతారేమోనని భావించి చంద్రబాబు తెలుగు చలన చిత్ర పరిశ్రమ గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. నిజంగా నలభై ఏళ్ల తర్వాత చంద్రబాబు టాలీవుడ్ కు దూరమయ్యారా? అన్న టాక్ మాత్రం చిత్ర పరిశ్రమలో బలంగా వినిపిస్తుంది.

# కరోనా ఆంక్షలు...



విజయవాడ, మే 23, పెన్ పవర్:దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దక్షిణాది రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీలో కోవిడ్ నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై మార్గదర్శకాలను వైద్య ఆరోగ్య శాఖ జారీ చేసింది. కోవిడ్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దక్షిణాది రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతుండటంతో ముందస్తు చర్యలు చేపట్టింది.దేశంలో మళ్లీ కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు జారీ చేసింది. ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రార్థన సమావేశాలు, సామాజిక సమావేశాలు, పార్టీలు, బహిరంగ కార్యక్రమాలు వంటి అన్ని సామూహిక సమావేశాలను తక్షణం నిలిపి వేయాలని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్‌లు, విమానాశ్రయాలలో అన్ని %ఱుశీఙఱస%-19 ప్రవర్తన నియమావళి పాటించాలని స్పష్టం చేశారు. వృద్ధులు (60 ఏళ్లు పైబడిన వారు) గర్భిణీ స్త్రీలను ఖచ్చితంగా ఇంటి లోపలే ఉండాలని సూచించారు. మంచి పరిశుభ్రతను పాటించాలని-క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, దగ్గు/తుమ్ములు వచ్చినప్పుడు నోటిని కప్పి, పదేపదే ముఖాన్ని తాకడం వంటి పనులు చేయొద్దని సూచించారు. ప్రమాదకర ప్రాంతాలలో మాస్కులు ధరించాలని, రద్దీ ప్రదేశాలు, తక్కువ గాలి ప్రసరణ ఉన్న ప్రదేశంలో ఉంటే, మాస్క్ ధరించడం ద్వారా వైరస్ వ్యాప్తిని తగ్గించడంలో సహాయ పడుతుందని సూచించారు. కోవిడ్ సంబంధిత లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షించుకోవాలని-COVID-19 కేసులను ముందుగానే గుర్తించడంలో నిర్ధారణ పరీక్ష కీలకంగా ఉంటుందన్నారు. కోవిడ్ ప్రభావిత దేశాలకు ప్రయాణించిన వ్యక్తికి పరీక్షలు చేయించుకోవాలని, సాధారణ లక్షణాలలో లక్షణాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయని తేలికపాటి నుండి మితమైన లక్షణాలలో జ్వరం, చలి, దగ్గు, గొంతు నొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, అలసట, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కారటం లేదా ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు లేదా విరేచనాలు ఉంటాయి. ఇలాంటి లక్షణాలు గమనించినట్లయితే నిర్ధారణ మరియు చికిత్స కోసం సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు.

అనారోగ్యంగా ఉంటే ఇంట్లోనే ఉండాలని ఇతరులను సంప్రదించకుండా ఉండటం ద్వారా ఇతరులను కోవిడ్ బారిన పడకుండా కాపాడొచ్చని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

ఆరోగ్య శాఖ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలతో 24/7 ల్యాబ్‌లతో మాస్క్, కిట్, ట్రిపుల్ లేయర్ మాస్కులను తగినంత పరిమాణంలో ఉంచుకోవాలని సూచించారు.

# డీఎస్సీలో ఒక్కో పోస్టుకు 25 మంది పోటీ

విజయవాడ, మే 23, పెన్ పవర్:డీఎస్సీ పరీక్షా కేంద్రాల ఏర్పాటుపై కసరత్తు జరుగుతోంది. గడువుకంటే ముందే పరీక్షలు పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. రోజుకి 40 నుంచి 50 వేల మందికి రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఐయాన్ కేంద్రాలు ఎంపిక పూర్తయ్యింది.మెగా డీఎస్సీ-2025 పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మే 15వ తేదీతో ఆన్‌లైన్ అప్లికేషన్ల నమోదు గడువు పూర్తయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొత్తం ఎంత మంది అభ్యర్థులు పరీక్షలు రాయబోతున్నారన్న డేటా అధికారుల వద్ద ఉంది. దీంతో పరీక్ష కేంద్రాల ఎంపికపై దృష్టి సారించారు. రోజుకి సరాసరి 40 నుంచి 50 వేల మందికి ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఆ మేరకు కేంద్రాలను ఎంపిక చేస్తున్నారు.అధికారిక సమాచారం మేరకు.. ఇప్పటి వరకు అన్ని రకాల పరీక్ష కేంద్రాలు నిర్వహిస్తున్న టీసీఎస్ అయాన్ వారితో అధికారులు సంప్రదింపులు జరిపారు. జూన్ 6 తేదీ నుంచి జరగనున్న డీఎస్సీ పరీక్షలకు తమ కేంద్రాలను ఇచ్చేందుకు ఈ సంస్థ అంగీకరించింది. ఈ కేంద్రాలతోపాటు.. రాష్ట్రంలోని ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలల్లో కూడా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వారితోకూడా సంప్రదింపులు జరిపారని తెలిసింది.డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి ఎలాంటి డీవియేషన్స్, షెడ్యూల్ మార్పులు లేకుండా.. అధికారులు ముందుకెళ్తున్నారు. వారి స్పీడ్ చూస్తుంటే.. పరీక్షల కోసం ఇచ్చిన 30 రోజుల షెడ్యూల్ కంటే ముందే పూర్తిచేసేలా ఉన్నారు. ఇప్పటికే టీసీఎస్ అయాన్ కేంద్రాలు ఎంపిక చేయగా.. వాటి సామర్థ్యం రోజుకి సరాసరి 20 వేల మందికి రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించగలరు. వీటితోపాటు ఇంజినీరింగ్ కళాశాలలు అందుబాటులోకి వస్తే.. మరో 20 నుంచి 30 వేల మందికి ఒకేరోజు పరీక్షలు జరిపే వెసులుబాటు ఉంటుంది. ఈ లెక్కన రోజుకి 40 వేల మంది చొప్పున చూసుకున్నా.. గరిష్టంగా 20 రోజులు కూడా పరీక్షల నిర్వహణకు ఎక్కువే అని అధికారులు చెబుతున్నారు.ఎస్సీ వర్గీకరణ ఈ డీఎస్సీ నోటిఫికేషన్ నుంచే అమలు చేస్తున్నారు. ఆ మేరకు పోస్టులను ప్రకటించగా.. ఎంత మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు అన్నది కూడా అధికారులు తెలియజేశారు. ఎస్సీ జీఆర్ 1, జీఆర్ 2, జీఆర్ 3 కింద మూడు కేటగిరీల్లో వరుసగా.. 1,848, 45,419, 61,905 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేశారు. మొత్తం 16,347 ఉద్యోగాలకు 3,35,401 మంది అభ్యర్థులు వివిధ పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులను నమోదు చేశారు.ఒక్కో పోస్టుకు సరాసరి 35 మంది పోటీ పడనున్నారు. ఆన్‌లైన్ అప్లికేషన్ నమోదులో

మహిళలు ముందంజలో ఉన్నారు. దాదాపు 2,03,647 మంది మహిళా అభ్యర్థులు, 1,31,754 మంది పురుషుల నుంచి దరఖాస్తులు వచ్చినట్లు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈ నెల 30వ తేదీ నాటికి హాల్‌టికెట్లు విడుదల చేస్తామని ఆయన చెప్పారు.

డీఎస్సీ పోస్టులు అధికంగా ఉన్న కర్నూలు జిల్లాలకు సంబంధించి అభ్యర్థుల నుంచి భారీగా దరఖాస్తులు నమోదయ్యాయి. మొత్తం 2678 పోస్టులు ఉండగా.. 39,997 మంది అభ్యర్థుల నుంచి మొత్తం 73,605 అప్లికేషన్లు వచ్చాయి. నెల్లూరు జిల్లాలో మొత్తం పోస్టులు 673 ఉండగా... 15,993 మంది అభ్యర్థుల నుంచి 28,772 అప్లికేషన్లు వచ్చాయి. ఇక్కడే అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి. ఇతర రాష్ట్రాల నుంచి 7,159 మంది అభ్యర్థుల నుంచి 10,143 అప్లికేషన్లు వచ్చాయి.

## వినూత్న కార్యక్రమాలతో పవన్

గుంటూరు, మే 23, పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనంలోకి వెళ్లాలంటే కొంత ఇబ్బందులు తప్పవు. ఆయన ఇతర రాజకీయ నేతలు తరహా కాదు. సినీ హీరో కావడంతో పాటు లక్షలాది మంది అభిమానులు ఉండటంతో పవన్ కల్యాణ్ అంత సులువుగా జనంలోకి వెళ్లలేరు. ఏదైనా బహిరంగ సభలు, రోడ్ షోలకు మాత్రమే పరిమితమవుతారు. పాదయాత్ర వంటివి చేయాలన్నా ఆయనకు భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. వాహనంపై ఉన్నప్పటికీ అభిమానులు పోలీసు వలయాన్ని ఛేదించుకుని మరీ వచ్చి రచ్చ చేయడం అనేకసార్లు చూశాం. అభిమానుల తాకిడిని తట్టుకోవడం కూడా పవన్ కల్యాణ్ కు కష్టంగా మారి జనంలోకి రావడం అంటే పవన్ భయపడిపోతున్నారు. పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను ప్రత్యేకంగా వినియోగించుకోవడమే కాకుండా, తనకున్న పలుకుబడితో నిధులు తీసుకు రావడంతో గ్రామీణ రహదారులు మాత్రమే కాకుండా గిరిజన ప్రాంతాల్లో దశాబ్దాల నుంచి రోడ్డు సౌకర్యం లేక అల్లాడుతున్న ఏజెన్సీ ఏరియాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టారు. స్వయంగా గిరిజన ప్రాంతాలను దర్శించి వారితో చర్చించి సమస్యలను అడిగి తెలుసుకుని మరీ పరిష్కారం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడుగులు వేస్తున్నారు. ఒక్క గిరిజన ప్రాంతాలకు మాత్రమే నేరుగా పవన్ కల్యాణ్ జనంలోకి వెళుతున్నారు. పంచాయతీలకు నిధులు మంజూరు చేయించి పల్లె పండగ పేరుతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను సర్పంచ్ తో పాటు గ్రామ కమిటీలు కూర్చుని పరిష్కరించుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీలకు ప్రభుత్వం చేత నిధులు విడుదల చేయించి విద్యుత్తు బకాయిలతో పాటు, రహదారులు, మంచినీటి సౌకర్యం వంటివి కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది. గత వైసీపీ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేయడంతో సర్పంచ్ లు అప్పుల పాలయ్యారు. దీంతో పవన్ కల్యాణ్ పట్టుబట్టి మరీ చంద్రబాబు నాయుడును ఒప్పించి నిధులను పంచాయతీలకు విడుదల చేయించి పల్లె పండగను నిర్వహించారు. మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన ఊరు-మాటామంతీ పేరుతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నేడు శ్రీకాకుళం జిల్లా రావివలస ప్రజలతో పవన్ కల్యాణ్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మన ఊరు-మాటామంతీ కార్యక్రమం జరగనుంది. టెక్కలిలోని థియేటర్ ఇందుకు వేదిక కానుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను నివేదించవచ్చు. అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేలా పవన్ కల్యాణ్ ప్లాన్ చేశారు. పవన్ కల్యాణ్ ప్రజల్లోకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామమని అంటున్నారు.

## అటెన్షన్ లో కేంద్రమంత్రులు

న్యూఢిల్లీ, మే 23, పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వస్తున్నారంటే కేంద్ర మంత్రుల్లో గుండె దడ మొదలవుతుంది. ఆయన ఫైళ్లు పట్టుకుని మరీ వచ్చి రాష్ట్రానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టుల కోసం వస్తారు. అందుకే చంద్రబాబు ఢిల్లీ టూర్ అంటే కేంద్ర మంత్రులు ఆయన ఏ ప్రతిపాదనలు తీసుకు వస్తారోనన్న ఉత్కంఠ వారిలో నెలకొంటుంది. ఏ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీకి ఇన్నిసార్లు వచ్చి తమ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల కోసం ప్రయత్నించడం లేదని, కానీ చంద్రబాబు మాత్రం నెలలో రెండు సార్లు ఢిల్లీకి వచ్చి తమను కలసి వినతులను సమర్పించి తమ పనులను సాధించుకుని వెళుతున్నారని కేంద్ర మంత్రులే వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళతారు. రేపు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలవనున్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పాటు పలువురు కేంద్ర మంత్రులతో శుక్రవారం భేటీ కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చించనున్నారు. దీంతో చంద్రబాబు వస్తున్నారని, అపాయింట్ మెంట్ కావాలని అడిగిన వెంటనే వారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు వివరాలను తెప్పించుకుని పనిలో ఉన్నారు.ముఖ్యంగా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ల మద్దతు పైనే ఆధారపడి ఉంది. వీరిద్దరూ మోదీ కంటే ముందు నుంచి రాజకీయాల్లో ఉన్నవారు. రాజకీయ అనుభవం ఉన్న నేతలు మాత్రమే కాకుండా తమకు అవసరమైన వాటిని పట్టుబట్టి సాధించుకోవడంలో దిట్టలని పేరుపొందారు. ఇద్దరి నేతల అవసరాలు కూడా కేంద్రానికి ఉండటంతో అడిగిన వెంటనే అపాయింట్ మెంట్లు కూడా ఇచ్చేస్తున్నారు. అందులోనూ ఏపీ పరిస్థితి వేరు. అనేక హామీలు ఇచ్చి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో రెండు పార్టీలు కలసి ఉన్నాయి..అయినా ప్రజా సమస్యల పరిష్కారం ఇలా చేయొచ్చుగా సామరస్యంగానే చెప్పి... ఈ నేపథ్యంలో చంద్రబాబు తీసుకు వచ్చే ప్రతిపాదనలతో పాటు నిధుల విషయంలో కూడా చూసీచూడనట్టు వ్యవహరించాల్సి ఉంటుంది. చంద్రబాబు కూడా ఒక పట్టాన వదిలి పెట్టే రకం కాదు. ఆయన గత పర్యటనలో తనకు ఇచ్చిన హామీలను ఇంకా పెండింగ్ లో ఉండటాన్ని కూడా ప్రస్తావించి కేంద్ర మంత్రులను ఇరకాటంలో పడేస్తారు. అంతే కాదు సామరస్యంగా, సానుకూలంగా మాట్లాడుతూనే రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన ప్రాజెక్టులను, నిధులను తీసుకెళ్లడంలో చంద్రబాబు నేర్పరి అని హస్తినలో టాక్. అందుకే చంద్రబాబు హస్తిన ప్రయాణం అంటే టీడీపీ పార్లమెంటు సభ్యుల హడావిడి అటుంచితే.. కేంద్ర మంత్రులు మాత్రం హై అటెన్షన్ లో ఉండాల్సిందేనట.

## నోరు తెరుస్తున్న సీనియర్లు...

కాకినాడ, మే 23, పెన్ పవర్: తెలుగుదేశం పార్టీలో అక్కడక్కడ అసంతృప్తులు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మంత్రి పదవులు ఆశించి భంగపడ్డ సీనియర్ ఎమ్మెల్యేలు నోరు తెరుస్తున్నారు. తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు తెలుగుదేశం పార్టీ మహానాడు కడపలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మినీ మహానాడులు నిర్వహించాలని పార్టీ హైకమాండ్ ఆదేశించింది. ఈ తరుణంలో తూర్పుగోదావరి జిల్లా టీడీపి మినీ మహానాడులో ఆ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా జనసేనతో వస్తున్న సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా పార్టీ ముఖ్య నేత జ్యోతుల నెహ్రూ చేసిన కామెంట్స్ ఇప్పుడు సంచలనంగా మారాయి.జనసేనకు అగ్ర తాంబూలం.. తూర్పుగోదావరి జనసేనకు పట్టున్న జిల్లా. ఆపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. డిప్యూటీ సీఎం గా సైతం ఉన్నారు. అందుకే అక్కడ జనసేనకు ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. నామినేటెడ్ పదవుల్లో సైతం పెద్దపీట వేస్తున్నారు. జనసేనతో పోల్చుకుంటే టిడిపికి అక్కడ అవకాశాలు తగ్గాయి. దీనిని అక్కడ టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ముఖ్యంగా ద్వితీయ శ్రేణి నాయకత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది. వారు నేరుగా ఎమ్మెల్యేల వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు సైతం కలవరపాటుకు గురవుతున్నారు.ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన మహానాడు కాకినాడలో జరిగింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అయితే తన మనసులో ఉన్న ఆవేదనను బయటపెట్టారు. కాకినాడ జిల్లాలో పదవులు ఏ పార్టీకి వెళ్లాయో ఆలోచించాలని సూచించారు. మెజారిటీ ఉన్న తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏంటో ఆలోచించాలని వ్యాఖ్యానించారు. ఇటీవల జనసేనకు చెందిన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబుకు రెండు పదవులు ఇచ్చారు. పేరు పెట్టకుండా దానిని ప్రస్తావిస్తూ ఒక వ్యక్తికి రెండు పదవులు అవసరమా అని ప్రశ్నించారు. పార్టీ నిర్ణయాలు వల్ల టిడిపి నిర్వీర్యం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ఎన్నాళ్ళు ఉంటుందని.. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకోలేదని చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు బయటకు రాలేదు అంటూ వ్యాఖ్యానించారు. టిడిపి తో పొత్తు వల్ల కమ్యూనిస్టు పార్టీలు నిర్వీర్యం అయిపోయాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే పరిస్థితి టిడిపికి రాకుండా చూడాలని జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. అయితే గత కొద్దిరోజులుగా జ్యోతుల నెహ్రూ పార్టీ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే ఈ కామెంట్స్ చేసి ఉంటారన్న అనుమానాలు ఉన్నాయి.ఇంకోవైపు కాకినాడ టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ చేసిన కామెంట్ సైతం సంచలనంగా మారాయి. కాకినాడ రూరల్ నియోజకవర్గానికి టిడిపి ఇన్చార్జ్ ప్రతిసారి పోటీ చేస్తారు. ఆ నియోజకవర్గంలో జనసేనకు భారీ మెజారిటీ లభించడం వెనుక టిడిపి కార్యకర్తలు ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యకర్తలను కాపాడుకోకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని కూడా వ్యాఖ్యానించారు. అయితే జనసేన విషయంలో సలహాలు ఇస్తూనే టిడిపి నేతలు సంచలన వ్యాఖ్యలు చేస్తుండడం కూటమిలో విభేదాలకు కారణమవుతోంది.

# టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన శ్రీలంక స్టార్ క్రికెటర్

## టెస్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు ఏంజెలో మాథ్యూస్ ప్రకటన

## బంగ్లాదేశ్‌తో జూన్ 17న జరిగే మ్యాచ్ చివరి టెస్ట్ అన్న మాథ్యూస్

## పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కొనసాగుతానని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంక క్రికెట్ జట్టు సీనియర్ ఆటగాడు, మాజీ సారథి ఏంజెలో మాథ్యూస్ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ఈరోజు అధికారికంగా ప్రకటించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో తన ప్రస్థానానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించాడు. జూన్ 17వ తేదీన గాలే వేదికగా బంగ్లాదేశ్‌తో ప్రారంభమయ్యే తొలి టెస్ట్ మ్యాచ్ తన కెరీర్‌లో చివరిదని మాథ్యూస్ స్పష్టం చేశాడు.

ఈ నిర్ణయం గురించి మాథ్యూస్ మాట్లాడుతూ, "జూన్‌లో బంగ్లాదేశ్‌తో జరగనున్న మొదటి టెస్టు తర్వాత టెస్టు క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిశ్చయించుకున్నాను. ఈ విషయాన్ని ఇప్పటికే సెలక్టర్ల దృష్టికి తీసుకెళ్లాను. అయితే, వన్డేలు, టీ20ల వంటి వైట్ బాల్ ఫార్మాట్లలో మాత్రం జట్టు అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంటాను" అని తెలిపాడు.

ప్రస్తుతం శ్రీలంక టెస్టు జట్టులో ఎంతో మంది ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లు ఉన్నారని, వారిలో కొందరు భవిష్యత్తులో గొప్ప క్రీడాకారులుగా ఎదుగుతారని మాథ్యూస్ ఆశాభావం వ్యక్తం చేశాడు. "మరో యువ ప్రతిభావంతుడైన క్రికెటర్‌కు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాను" అని వివరించాడు.

గత 17 సంవత్సరాలుగా శ్రీలంక క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించడం తనకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని మాథ్యూస్ పేర్కొన్నాడు. "నా కెరీర్ మొత్తంలో నాకు మద్దతుగా నిలిచిన శ్రీలంక క్రికెట్ బోర్డుకు, నా సహచర ఆటగాళ్లకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని ఏంజెలో మాథ్యూస్ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశాడు.

ఏంజెలో మాథ్యూస్ శ్రీలంక తరపున 118 టెస్టు మ్యాచ్‌లు ఆడి, 44 సగటుతో 8,167 పరుగులు సాధించాడు. అంతేకాకుండా, బౌలర్‌గా 33 వికెట్లు కూడా పడగొట్టాడు. 2009లో ఆస్ట్రేలియా జట్టుపై టెస్టుల్లో అరంగేట్రం చేసిన మాథ్యూస్, 34 టెస్ట్ మ్యాచ్‌లలో శ్రీలంక జట్టుకు నాయకత్వం వహించాడు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్-2024లో నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరిసారిగా శ్రీలంక తరపున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు.

# ఎట్టకేలకు రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ పై స్పందించిన కోచ్ గంభీర్




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్ నుంచి వైదొలగడంపై టీమిండియా నూతన ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎట్టకేలకు స్పందించాడు. వారిద్దరి నిర్ణయాలను పూర్తిగా వ్యక్తిగతమైనవిగా అభివర్ణించిన గంభీర్, వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించాడు. జూన్ 20 నుంచి లీడ్స్‌లో ప్రారంభం కానున్న ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. ఆధునిక క్రికెట్‌లో భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన ఇద్దరు దిగ్గజాల నిష్క్రమణతో జట్టులో ఏర్పడిన లోటుపై గంభీర్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. సీఎన్ఎన్-న్యూస్18కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో గంభీర్ మాట్లాడుతూ, "ఆట ఎప్పుడు మొదలుపెట్టాలి, ఎప్పుడు ముగించాలనేది పూర్తిగా ఆటగాడి వ్యక్తిగత నిర్ణయం. ఈ విషయంలో కోచ్ అయినా, సెలక్టర్ అయినా, లేదా దేశంలో మరెవరైనా సరే, ఫలానా ఆటగాడు ఎప్పుడు రిటైర్ అవ్వాలో చెప్పే హక్కు ఎవరికీ లేదు. అది ఆటగాడి అంతర్గత భావన నుంచి రావాలి" అని స్పష్టం చేశాడు. ఈ నెల ఆరంభంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. దశాబ్దానికి పైగా భారత క్రికెట్‌లో కీలక పాత్ర పోషించిన వీరిద్దరి నిష్క్రమణ జట్టుపై ప్రభావం చూపుతుందని గంభీర్ అంగీకరించాడు. అయినప్పటికీ, ఈ పరిణామం యువ ఆటగాళ్లకు ఒక గొప్ప అవకాశమని నొక్కి చెప్పాడు. "కచ్చితంగా వారి అనుభవం లోటు తీర్చడం కష్టం. కానీ, ఆ బాధ్యతను స్వీకరించడానికి ఇతర ఆటగాళ్లు ఖచ్చితంగా ముందుకు వస్తారు. ఒకరు దూరమైతే, మరొకరికి దేశం కోసం ఏదైనా ప్రత్యేకంగా చేయడానికి అవకాశం లభిస్తుంది" అని గంభీర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. జస్ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్ అందుబాటులో లేకపోయినా భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న విషయాన్ని గంభీర్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. సీనియర్ ఆటగాళ్ల గైర్హాజరీలో కూడా జట్టు విజయాలు సాధించగలదని ఇది నిరూపిస్తుందన్నాడు.

కాగా, బీసీసీఐ రేపు శనివారం నాడు ఇంగ్లండ్ పర్యటనకు టెస్ట్ జట్టును, భారత నూతన టెస్ట్ కెప్టెన్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా సమావేశంలో పాల్గొంటారని సమాచారం.

# పంజాబ్ కింగ్స్ జట్టు యాజమాన్యంలో విభేదాలు.. కోర్టుకెక్కిన ప్రీతి జింటా




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) జట్టు పంజాబ్ కింగ్స్ సహ యజమాని, బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింటా తన జట్టు యాజమాన్య సంస్థలోని ఇతర డైరెక్టర్లపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించారు. కేపీహెచ్ డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ (పంజాబ్ కింగ్స్ జట్టు యాజమాన్య సంస్థ) సహ డైరెక్టర్లు మోహిత్ బర్మన్, నెస్ వాడియాలకు వ్యతిరేకంగా ఆమె చండీగఢ్ కోర్టులో దావా వేశారు. ఏప్రిల్ 21న జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశం (ఈజీఎం) చట్టబద్ధతను, ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమె సవాలు చేశారు. ఏప్రిల్ 21న జరిగిన ఈజీఎంలో మునీష్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా నియమించారు. అయితే, ఈ సమావేశ నిర్వహణలో కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలను, ఇతర సెక్రటేరియల్ నియమాలను పాటించలేదని ప్రీతి జింటా తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సమావేశం గురించి తనకు ఏప్రిల్ 10న ఈమెయిల్ ద్వారా సమాచారం అందినప్పటికీ, తాను లేవనెత్తిన అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆమె పేర్కొన్నారు. వివాదాస్పద సమావేశానికి ప్రీతి జింటాతో పాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్ కూడా హాజరయ్యారు. వీరిద్దరూ మునీష్ ఖన్నా నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. అయినప్పటికీ మోహిత్ బర్మన్, నెస్ వాడియా మద్దతుతో సమావేశాన్ని కొనసాగించి, ఖన్నా నియామకాన్ని ఖరారు చేశారని ప్రీతి తన ఫిర్యాదులో తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 21న జరిగిన సమావేశాన్ని, అందులో తీసుకున్న నిర్ణయాలను రద్దు చేయాలని ప్రీతి జింటా కోర్టును అభ్యర్థించారు. మునీష్ ఖన్నా డైరెక్టర్‌గా వ్యవహరించకుండా నిరోధించాలని కూడా ఆమె కోరారు. అంతేకాకుండా, ఈ కేసు పరిష్కారమయ్యే వరకు తాను, కరణ్ పాల్ హాజరు లేకుండా, మునీష్ ఖన్నా ప్రమేయం లేకుండా కంపెనీ ఎలాంటి బోర్డు లేదా సర్వసభ్య సమావేశాలు నిర్వహించకుండా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామం ఐపీఎల్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



వైష్ణవి చైతన్య సంప్రదాయ చీరలో అందంగా కనిపిస్తోంది

# కాంతారా చాప్టర్ 1 రిలీజ్ డౌట్స్.. మళ్ళీ క్లారిటీ ఇచ్చిన మేకర్స్




"కాంతారా" సినిమాతో దేశవ్యాప్తంగా సంచలనం రేపిన రిషబ్ శెట్టి, ఇప్పుడు తన తదుపరి భారీ ప్రాజెక్ట్ "కాంతారా: చాప్టర్ 1"పై అన్ని వర్గాల ఆడియెన్స్ ను ఆకర్షిస్తున్నాడు. నటుడిగా, రచయితగా, దర్శకుడిగా అద్భుత ప్రతిభను కనబరిచిన రిషబ్, కేవలం కన్నడకే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ను సంపాదించారు. మొదటి పార్ట్‌లోని అతని పెర్ఫార్మెన్స్, అజనీష్ లోకనాథ్ సంగీతం, జానపద అంశాల కథనం సినిమాకు కల్ట్ ఫాలోయింగ్ తెచ్చిపెట్టాయి. దీంతో ఇప్పుడు చాప్టర్ 1 అంటేనే అంచనాలు రెట్టింపు అయ్యాయి.

"కాంతారా: చాప్టర్ 1" ఇప్పటికే భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న విషయం తెలిసిందే. హోంబలే ఫిలింస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కర్ణాటకలోని అడవుల్లో ప్రామాణిక సెటప్‌తో భారీ స్థాయిలో షూటింగ్ జరుగుతోంది. ఇది ప్రీక్వెల్ కావడం వల్ల కథాభాగం మరింత మిస్టరీగా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. అందులోను రిషబ్ మరోసారి నటనతో సరికొత్తగా ఆకట్టుకొనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల కొంతమంది యూట్యూబ్ చానల్స్, సోషల్ మీడియా పేజ్‌లు "కాంతారా: చాప్టర్ 1" రిలీజ్ వాయిదా పడిందని ప్రచారం చేయడం మొదలుపెట్టారు. దీంతో ఫ్యాన్స్‌లో గందరగోళం మొదలైంది. అయితే తాజాగా హోంబలే ఫిలింస్ క్లారిటీ ఇచ్చింది. వారి ప్రకటన ప్రకారం.. ఈ సినిమా షూటింగ్ పూర్తిగా ప్లాన్ ప్రకారమే ముందుకు సాగుతోంది. షూటింగ్‌లో ఎలాంటి ఆటంకాలు లేవు. అన్ని పనులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయని చెప్పేశారు. అలాగే "కాంతారా: చాప్టర్ 1" సినిమా ఇదే ఏడాది అక్టోబర్ 2 విడుదల కానుంది. ఈ తేదీ మారలేదని స్పష్టం చేశారు. అఫీషియల్ షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులూ లేవు. త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్‌ను అభిమానులతో పంచుకుంటామని తెలిపారు. దీంతో సినిమా వాయిదా పడిందని వస్తున్న రూమర్లన్నీ గాలి వార్తలేనని తేలిపోయింది.

ఇదిలా ఉంటే, "కాంతారా: చాప్టర్ 1" పట్ల ప్రేక్షకుల్లో నెలకొన్న ఆసక్తి విపరీతంగా ఉంది. మళ్ళీ రిషబ్ తన ప్రత్యేకమైన కథా దృక్పథంతో ఎంతగా మెప్పిస్తాడో అన్న ఆసక్తి అందరిలోనూ ఉంది. పైగా ఈసారి తాను చూపించే మిస్టిక్ ప్రపంచం, డివైన్ కానెక్షన్ మరింత డార్క్, ఎమోషనల్‌గా ఉండబోతుందన్న టాక్ హైప్‌ను పెంచుతోంది. చూడాలి మరి.. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో.



కాలాతీత అందం: దివి వడ్త్యా ఆకుపచ్చ చీరలో మెరిసింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com